RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

## పేదల పక్షపాతి సీఎం జగన్

శ్రీకాకుళం, వైసీపీ క్యాడర్ అంతా కలిసి కట్టుగా పనిచేసి ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో ఉన్న పది అసెంబ్లీ స్థానాల్లోనూ ఒక పార్లమెంట్ స్థానంలో విజయ బావుటా ఎగుర వేయాలని వైసీపీ ఉత్తరాంధ్ర జిల్లాల కన్వీనరు వై వి సుబ్బారెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం శ్రీకాకుళం నగరంలో 80 అడుగుల రోడ్డు లో ఉన్న ఆనందమయి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా వైసీపీ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు తమ గెలుపుకు సోపానాలుగా నిలుస్తాయని అన్నారు. అవినీతి రహిత పాలన అందించే జగన్ మోహన్ రెడ్డి మరో సారి ముఖ్యమంత్రి అవ్వటం తథ్యమన్నారు. పేదల పక్షపాతి గా జగన్ మోహన్ రెడ్డి పేరుగాంచారని రాజకీయాలకు అతీతంగా అందరూ ఆదరించే వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు... శ్రీకాకుళం జిల్లా ఆదినుండి వైసీపీ కు కంచుకోటగా నిలిచిందని నేడు అదే ఒరవడి దక్కించుకోవాలని ఆయన ఆకాక్షించారు.

## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రధాన్యత ఉంటుంది.

**పెరుమాళ్ళ వర ప్రసాద్**

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

కర్నూలు సంపుటి : 03 సంచిక : 363 ఆదివారం 14-04-2024 పేజీలు :04 వెల:రూ.2.00

## 'గేమ్ ఇన్ ఇండియా'పై గేమర్లతో సమావేశం..

ఈ గేమ్స్‌పై దృష్టిపెట్టాలన్న ప్రధాని మోదీ..



న్యూఢిల్లీ,ఏప్రిల్13 దేశంలో మోదీ చేపట్టిన విన్నూత్న కార్యక్రమాల జాబితాలో మరో రంగం కీలక స్థానం సంపాధించుకుంది. గేమర్స్?తో సమావేశం నిర్వహించడం దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది.మోదీకి అన్నింటిపట్ల ఉన్న అభిరుచి, దార్శనికతకు ఇది తార్కాణంగా భావిస్తున్నారు టెక్కీలు. అయితే పబ్ జీ లాంటి యాక్షన్ ప్లానింగ్ గేమ్స్ పై కేంద్రం కొన్ని ఆంక్షలు విధించినటప్పటికీ వాటిని నిషేధించే దిశగా చర్యలు తీసుకోలేదు. దీనికి కారణం దేశ యువత దీనిపై చూపిస్తున్న మక్కువను మోదీ పసిగట్టారనే చెప్పాలి. యువతరం నాడిని పట్టుకోవడంలో సిద్ధహస్తులు మోదీ. అయితే అలాంటి మహోత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. భారతదేశంలోని ప్రముఖ గేమర్లతో చిట్ చాట్ నిర్వహించి వారితో మమేకం అయ్యారు. గేమింగ్ వర్సెస్ గ్యాంబ్లింగ్ అనే అంశంపై చర్చ నడిచింది. ఇందులో ఏడు మంది గేమర్స్ పాల్గొన్నారు.ఈ సమావేశం తరువాత ప్రధాని మోదీ గేమింగ్ పరిశ్రమను జీఎస్టీ పరిధిలోకి తీసుకువస్తారనే ఊహాగానాలకు తెరపడింది. మహిళా గేమర్ పబ్ జీ పై ఇచ్చిన వివరణ మోదీని బాగా అకట్టుకుంది. ఈ గేమ్ తో పాటు పలు ఆన్లైన్ గేమ్స్ విషయంలో రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడంలో ఆమె కీలక అంశాలను పేర్కొంది. భారతదేశంలో ప్రస్తుతం గేమింగ్ పరిశ్రమ విస్తృతంగా విస్తరిస్తోంది. దీన విలువ రూ. 15,000 కోట్ల కంటే ఎక్కువగా ఉంది. ఇది రాబోయే రోజుల్లో రూ. 33,000 కోట్ల స్థాయిని దాటవచ్చని అంచానా వేసింది. దీని కోసం తాము కృషి చేస్తున్నట్లు వివరించింది. ప్రధాని మోదీని కలిసిన ప్రముఖ గేమర్‌లలో అనిమేష్ అగర్వాల్ (8బిట్‌థగ్), మిథిలేష్ పాటంకర్ (మిత్‌పాట్), పాయల్ ధరే (పాయల్ గేమింగ్), నమన్ మాథుర్ (సోల్‌మోర్టల్), గణేష్ గంగాధర్ (స్క్రోస్సీ), తీర్థ మెహతాతో పాటు అన్ష బిష్త్ ఉన్నారు. వీటన్నింటితో పాటు, ప్రధాని మోదీ అనేక రకాల ఆటలను స్వయంగా ఆడి మంచి అనుభూతిని పొందారు. ఈ గేమింగ్ రూపకల్పనలో గేమింగ్ క్రియేటర్స్, గేమర్స్ ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి కూడా అడిగారు. మోదీతో మాట్లాడుతున్న సమయంలో, గేమింగ్ పరిశ్రమకు నియంత్రణ తీసుకురావాలని ఒక గేమర్ తన అభిప్రాయాన్ని చెబుతూ ప్రధాని మోదీని కోరారు. తద్వారా నైపుణ్యం ఆధారిత గేమింగ్‌కు గుర్తింపు లభిస్తుందని తెలిపారు. అయితే, దీనిపై ప్రధాని మోదీ స్పందిస్తూ, గేమింగ్ పరిశ్రమలో నియంత్రణ తీసుకురావాల్సిన అవసరం లేదని, ఎందుకంటే అది బహిరంగంగా అభివృద్ధి చెందాలని అన్నారు. అయితే, గేమింగ్, గ్యాంబ్లింగ్‌ను విభిన్న కోణాల్లో చూడటం గురించి కూడా చర్చ జరిగింది. ఇందులో రెండు రకాల వర్గాలు ఉంటారని పేర్కొన్నారు మరో గేమర్. ఈ అంశంపై మోదీ సంచలన విషయాలు చెప్పారు. ప్రతి విషయంలోనూ జోక్యం చేసుకోవడం, నిబంధనలకు కట్టుబడి ఉండడం ప్రభుత్వ స్వభావమని అన్నారు. కానీ గేమింగ్ పరిశ్రమ ఇంకా అభివృద్ధి చెందుతోంది. ఇది దాని సొంత సృజనాత్మకమైన అంశాలను కలిగి ఉంది కాబట్టి తమ ప్రభుత్వం గేమింగ్ పరిశ్రమను నియంత్రించాలని భావించడం లేదని చెప్పారు మోదీ. బదులుగా, ఈ రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు.దేశంలో గేమింగ్ పరిశ్రమను ప్రోత్సహించడానికి, ప్రధాని నరేంద్ర మోడీ కూడా టాప్ గేమర్‌లతో అనేక సూచనలను పంచుకున్నారు.

## ప్రకాశం బ్యారేజీపైకి సీఎం జగన్ బస్సు యాత్ర

విజయవాడలోకి ప్రవేశించనున్న బస్సు యాత్ర

సీఎం జగన్‌కు అపూర్వ స్వాగతం పలికేందుకు సిద్ధం

మేమంతా సిద్ధం అంటోన్న బెజవాడ వాసులు





ఎన్టీఆర్ జిల్లా: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర జైత్రయాత్రలా కొనసాగుతోంది. తాజాగా ఎన్టీఆర్ జిల్లాలోకి సీఎం జగన్ బస్సు యాత్ర ప్రవేశించనుంది. దీనిలో భాగంగా ప్రకాశం బ్యారేజ్‌పై అరుదైన ఘట్టం ఆవిష్కృతమైంది. ఎండైనా, వానైనా.. పగలైనా, రాత్రయినా. సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సుయాత్ర కోట్లాది ప్రజల హృదయాలను స్పృశిస్తూ జన జాతరను తలపిస్తోంది. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కొనసాగుతున్న పాలనకు అశేష జనవాహిని బ్రహ్మరథం పడుతోంది.ప్రకాశం బ్యారేజీ పొడవు 1223 మీటర్లు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలను గుంటూరు జిల్లాతో కలిపే ప్రధాన వారధి ఇదే. ఈ బ్యారేజీని బ్రిటీష్ అధికారులు 1850వ ఏడాదిలో ప్రారంభించి 1855లో పూర్తి చేశారు. అప్పట్లో దీని కట్టడానికి కోటి 75 లక్షల రుపాయలు ఖర్చు అయిందట. ఈ వారధి ఇలా ఉండగానే పక్కన మరో బ్రిడ్జిని కట్టారు. దక్షిణ భారత దేశంలో సాగునీటి ప్రాజెక్టుల కింద కట్టిన తొలి వారధి ఇదే కావడం విశేషం. ఇప్పుడు ఇదే వారధి నుంచి విజయవాడలోకి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అడుగుపెట్టబోతున్నారు.సీఎం జగన్‌కు ఘనంగా స్వాగతం పలకడానికి వైఎస్సార్‌సిపి ఘనంగా సిద్ధమయింది. కనకదుర్గమ్మ వారధి మీదుగా విజయవాడ సిటీలోకి ఎంట్రీ ఇవ్వనున్న సీఎం జగన్ కు స్వాగతం పలికేందుకు వారధి వద్దకు వైఎస్సార్‌సీపీ క్యాడర్ భారీగా చేరుకుంది. విజయవాడలో జోరుగా వర్షం కురుస్తున్నా.. లెక్కచేయకుండా సీఎం జగన్ కోసం వర్షంలోనూ ఎదురుచూస్తున్నారు వైసీపీ కార్యకర్తలు.మరో వైపు ఇన్నాళ్లు బ్లేజ్‌వాడగా కనిపించిన బెజవాడ.. కాస్తా మేఘావృతమయింది. సీఎం జగన్ బస్సు యాత్ర తీసుకొస్తున్న సంతోషం వర్షం రూపంలో వచ్చిందంటున్నారు స్థానికులు.విజయవాడ నగరంలోని వైఎస్సార్‌సిపి శ్రేణులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి సీఎం జగన్‌కు ఆహ్వానం పలికేందుకు తరలివచ్చారు జనం. రాష్ట్ర చరిత్రలో మేమంతా సిద్ధం బస్సు యాత్ర ఒక మైలురాయిగా నిలుస్తుందని కొనియాడారు.వారధి దగ్గర ఇప్పటికే భారీగా జన సందోహం నెలకొంది. సీఎం జగన్‌ను నేరుగా కలుసుకునేందుకు భారీగా జనం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## కేజ్రీవాల్ పిటిషన్‌పై ఏప్రిల్ 15న సుప్రీంకోర్టు విచారణ

న్యూఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈడీ తనను అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ సీఎం అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ఏప్రిల్ 15న (సోమవారం) విచారించనుంది.సుప్రీంకోర్టు జస్టిస్‌లు సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం ఉదయం 10:30 గంటలకు దీనిపై విచారణ జరపనుంది.కాగా తనను ఈడీ అరెస్టు చేసి.. రిమాండ్‌కు తరలించడంపై గతంలో కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే సీఎం అరెస్టును సమర్థించేందుకు ఈడీ వద్ద తగినన్ని ఆధారాలు ఉన్నాయని హైకోర్టు తెలిపింది. అరెస్టు విషయంలో దర్యాప్తు సంస్థను నిందించలేమని పేర్కొంది. ఈ మేరకు కేజ్రీవాల్ పిటిషన్‌ను ఏప్రిల్ 9న కొట్టివేసింది. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ మరుసటి రోజే కేజ్రీవాల్ సుప్రీంను ఆశ్రయించారులిక్కర్ స్కాం కేసులో మనీలాండరింగ్ అభియోగాలపై మార్చి 21వ తేదీన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసింది.



## పవన్‌ను పట్టించుకోవాల్సిన పనిలేదు: మిథున్ రెడ్డి

కాకినాడ: ప్రజలకు ఎవరు అందుబాటులో ఉంటారో వారికే ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్ మిథున్‌రెడ్డి.పవన్ కల్యాణ్‌ను వాళ్ల కేడరే చేరుకోలేదు. ఆయన ఎక్కడ ఉంటాడో ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు.



నిత్యం ప్రజల్లో ఉండే వంగా గీతను గెలిపించాలని కోరారు.కాగా, మిథున్ రెడ్డి శనివారం మాట్లాడుతూ.. పిఠాపురంలో వంగా గీత బలమైన అభ్యర్థి. పవన్ కల్యాణ్ రాక ముందే ఆమె ఇక్కడ అభ్యర్థిగా ఉన్నారు. గతంలో వంగా గీత ఎమ్మెల్యేగా కూడా పనిచేశారు. నిత్యం ప్రజల్లోనే ఉంటారు. ఇబ్బందులు ఉంటే ఎవరు ప్రజల్లో ఉంటారని ప్రజలు కోరుకుంటారు. పిలిస్తే పలికే వ్యక్తులకే ప్రజలు మద్దతు ఇస్తారు. పవన్ కల్యాణ్‌ను వాళ్ల కేడరే చేరుకోలేరు. ఆయన ఎక్కడ ఉంటాడో ఎవరికీ తెలియదు. ఎప్పుడు వస్తాడో తెలియదు.పిఠాపురంపై మేము ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరం లేదు. 175 నియోజకవర్గాల్లో పిఠాపురం కూడా ఒకటి. పిఠాపురంలో వైఎస్సార్‌సీపీ బలంగా ఉంది. పిఠాపురంలో కష్టపడాల్సింది పవన్. డబ్బులు తీసుకుని ప్రజలు ఓటు వేయరు. నేను కూడా ఎన్నికల్లో పోటీ చేస్తున్నాను. ఇంత వరకు నేను పిఠాపురంలో అడుగుపెట్టింది లేదు. తాను ఓడిపోతే చెప్పుకోడానికి పవన్ కొన్ని కారణాలు వెతుక్కుంటున్నాడు. పవన్‌ను పట్టించుకోవాల్సిన అవసరం లేదు. డబ్బుల గురించి పవన్ కల్యాణ్ మాట్లాడటం విడ్డూరం ఉంది. డబ్బులు తీసుకుని సీట్లు ఇచ్చిందే పవన్ కల్యాణ్' అంటూ కౌంటరిచ్చారు.ఈనెల 19వ తేదీన కాకినాడ రూరల్‌లో మేమంతా సిద్ధం సభ ఉంటుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభలో పాల్గొంటారు. రాజకీయాల్లో మేమంతా సిద్ధం యాత్ర ఒక గేమ్ ఛేంజర్. సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరుతున్నాం అని అన్నారు.

## విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై చంద్రబాబు వైఖరేంటి?: మంత్రి బొత్స

విశాఖపట్నం,: ప్రజలు నిలదీయకున్నా సరే.. విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తన వైఖరి ఏంటో తెలియజేయాలని చెప్పాలని ఏపీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు.చంద్రబాబు గాజువాక వస్తున్న తరుణంలో బాబు వైఖరి స్పష్టం చేయాల్సిందేనని బొత్స అన్నారు. శనివారం విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై చంద్రబాబు తన వైఖరి ఏంటో చెప్పాలి. రేపు గాజువాక వస్తున్న చంద్రబాబుని నిలదీయాలి. ప్రజలు అడగకపోయినా టీడీపీ సమాధానం చెప్పాలి. స్టీల్ ప్లాంట్ పై తన వైఖరి చెప్పిన తర్వాతే చంద్రబాబు రేపు గాజువాకలో ఓట్లు అడగాలి. స్టీల్ ప్లాంట్ డ్రామాలాడుతున్న చంద్రబాబును ప్రజలు నిలదీయాలి... విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో పోరాడతాం. టీడీపీ–జనసేన–బీజేపీకి ఓటేస్తే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు ఆమోదం తెలిపినట్లే. లాబీయింగ్ చేసే సీఎం రమేష్ కు అనకాపల్లి ఎంపీ సీటు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నా. అనకాపల్లిలో క్యాష్ పార్టీ తప్ప టీడీపీకి బీసీ నేత దొరకలేదా?. వలంటీర్లపై చంద్రబాబుది నాలుకా,. తాటిమట్టా. వృద్ధాప్యం, ప్రజావ్యతిరేకతతో చంద్రబాబు అయోమయంలో ఉన్నట్లున్నారు అని బొత్స ఎద్దేవా చేశారు.చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు మాట మీద నిలబడని నాయకులు. పైగా బలహీన వర్గాలంటే చిన్నచూపు. వాళ్లలా మేం మాయ మాటలు చెప్పం. జగన్ ఏదైతే చెప్తారో అదే చేస్తారు.. ఏదైతే చేస్తారో అదే చెప్తారు. నా రాజకీయ భవిష్యత్తులో జగన్ లాంటి మంచి నాయకుడిని చూడలేదు. మన పార్టీ బలహీనవర్గాల పార్టీ అని జగన్ నాతో అనేవారు. బీసీలు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి బ్యాక్ బోన్. అందుకే బలహీన వర్గాలకు రాజ్యాధికారం జగన్ మాత్రమే ఇస్తున్నారు. మత్యకారులను ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా చేసిన ఒకే ఒక్క నాయకుడు జగన్. ఈ ఎన్నికల్లో మత్యకారులకు నాలుగు అసెంబ్లీ సీట్లు ఇచ్చారు. ఒక మత్స్య కారుని రాజ్య సభకు పంపించారు అని మంత్రి బొత్స గుర్తు చేస్తున్నారు.



# తెలుగు రాష్ట్రాల్లో చల్ల.. చల్లగా..!

ఉరుములు, మెరుపులతో వర్షాలు.. ఈదురుగాలులు కూడా..




తెలుగు రాష్ట్రాల్లో ఓవైపు ఎండలు మండిపోతుంటే.. మరోవైపు అక్కడక్కడ వర్షాలు కూడా పడుతుండడంతో విచిత్ర వాతావరణం నెలకొంది. వచ్చే నెలలో 50 డిగ్రీలకు మించి ఉష్ణోగ్రతలు ఉంటాయని వాతావరణ నిపుణుల హెచ్చరికలు ఓవైపు.పగలంతా మాడు పగిలే ఎండ. సాయంత్రం ఉన్నట్లుండి పడే వర్షం. ఇదేం వాతావరణం బాబోయ్ అంటున్నారు జనాలు. ఆంధ్రప్రదేశ్‌లో అసాధారణ ఉష్ణోగ్రతలు అరుదుగా నమోదవుతున్నాయి. వేసవిలో రికార్డయ్యే ఈ ఉష్ణోగ్రతలు భయం గొలుపుతున్నాయి. ఇటీవల కాలంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది ఏప్రిల్ ఆరంభంలోనే మే నెలను తలపించే వడగాడ్పులు, తీవ్ర వడగాడ్పులు వీస్తున్నాయి. మే నెలలో ఉష్ణోగ్రతలు 50 డిగ్రీలకు మించి నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇక గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. సీఎం సభా ప్రాంగణమైన ఏటూకూరు బైపాస్ దగ్గర ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది.ఏపీలో రేపు ,ఎల్లుండి తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరించింది. రేపు 57 మండలాల్లో, ఎల్లుండి 9 మండలాల్లో తీవ్రవడగాల్పులు , 111 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారి కూర్మనాథ్ తెలిపారు. ప్రజలు వీలైనంతవరకు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంట్లోనే ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ నెల రోజులు ఏపీలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే చాన్స్ ఉందంటున్నారు అధికారులు.ఇక ఏపీలో నాలుగు రోజుల పాటు పలు జిల్లాల్లో జల్లులతో కూడిన వర్షాలు కురుస్తాయంటున్నారు విశాఖ వాతావరణ శాఖ అధికారులు. రాయలసీమ లో సాధారణ ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని, దక్షిణ కోస్తాలో పొడి వాతావరణం ఉండే అవకాశం ఉందంటున్నారు. కొన్ని జిల్లాల్లో మధ్యాహ్నం వరకు ఎండగా ఉండి, సాయంత్రానికి వాతావరణం చల్లబడుతుందంటున్నారు. కొన్ని రాష్ట్రాల్లో ఏర్పడ్డ ఉపరితల ద్రోణితో పాటు ఆగ్నేయ దిశ నుంచి వీస్తున్న గాలులే దీనికి కారణమంటున్నారు.

# సంపాదకీయం

ఆదివారం 14-04-2024

## డేంజర్ బెల్స్ మ్రోగిస్తున్న ఏఐ

ప్రపంచంలోని చాలా దేశాల్లో ఈ ఏడాది ఎన్నికలు ముంచుకొస్తున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) తన మొదటి ప్రధాన నైతిక పరీక్షను ఎదుర్కొనే సంవత్సరంగా ఈ 2024 ఉండబోతోంది. ఈ సంవత్సర ప్రారంభంలో బంగ్లాదేశ్, స్లొవేకియాల్లో జరిగిన ఎన్నికల్లో ప్రధాన అభ్యర్థులను దెబ్బగొట్టడానికి 'డీప్ ఫేక్'ను వాడుకున్నారు. అదే సమయంలో, జైలు నుంచే ఇమ్రాన్ ఖాన్ తన ఓటర్లకు పిలుపునివ్వడంలో కూడా జెనరేటివ్ ఏఐ సాయపడింది. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే పాత్రకు భిన్నంగా కృత్రిమ మేధను ఎలా ఉపయోగించుకోవచ్చో పాకిస్తాన్ చేసి చూపించింది. ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన ఎన్నికల ప్రక్రియను మెరుగుపరచడానికి కృత్రిమ మేధ చాలా సాయపడగలదు. తక్కువ ఖర్చుతో, అధిక సామర్థ్యంతో అభ్యర్థులు తమ ప్రచారాన్ని నిర్వహించుకోవడంలోనూ ఇది ఎంతగానో ఉపయోగపడగలదు.రెండేళ్లుగా, కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్?ఏఐ)... దాని ద్వారా ఉత్పన్నమైన ఉత్సాహం, అది కలిగించిన అంతరాయాలపై సాంకేతిక కథనాలు ఆధిపత్యం చలాయించాయి. కాపీరైట్, పక్షపాతం, గోప్యత, డీప్‌ఫేక్ (వ్యక్తుల వాస్తవ చిత్రాన్ని మార్చి అప్రతిష్ఠకు పాల్పడటం) వంటి నైతిక సమస్యలు ఎదురు కావడంతో, 2023 చివరి భాగంలో ఈ కథనాలు కొద్దిగా పసలేనివిగా మారిపోయాయి. ఇప్పుడు, చాలా దేశాల్లో ఎన్నికలు ముంచుకొస్తున్నాయి. ప్రజాస్వామ్యానికి సహాయపడినా లేదా దానిని నాశనం చేసినా... కృత్రిమ మేధస్సు తన మొదటి ప్రధాన నైతిక పరీక్షను ఎదుర్కొనే సంవత్సరంగా 2024 ఉండబోతోంది. భారత్, అమెరికా, బ్రిటన్, ఇండోనేషియా, ఇతర ప్రధాన ప్రజాస్వామ్య దేశాలు ఈ సంవత్సరం కీలకమైన ఎన్నికలకు వెళుతున్నాయి. జనరేటివ్ ఏఐ కంటే ముందే డీప్‌ఫేక్‌లు ఉనికిలో ఉన్నప్పటికీ ? 'సోరా', 'స్టేబుల్ డిఫ్యూజన్' వంటివి వాటి ఉత్పత్తిని ప్రజాస్వామీకరించాయి. వాటిని సులభంగా, వేగంగా, చౌకగా మార్చేశాయి.వాట్సాప్, టిక్ టోక్ మొదలైనవి అంతర్జాతీయ పంపిణీని అత్యంత సులభంగా మార్చేయడంతో సోషల్ మీడియాకు సంబంధించి శిఖరస్థాయి దశలో ఉన్నాం. బంగ్లాదేశ్, స్లొవేకియా ఈ సంవ త్సరం ప్రారంభంలో ఎన్నికలకు వెళ్లాయి. ఈ సందర్భంగా చాలా డీప్‌ఫేక్‌లు వచ్చాయి. బంగ్లాదేశ్ ప్రతిపక్ష నాయకుడు పాలస్తీనియన్లకు తన మద్దతు విషయంలో సందిగ్ధంగా ఉన్నట్లు చూపటం జరిగింది. ఇది ఆ దేశంలో ఒక వినాశకరమైన వైఖరి.స్లొవేకియా ఎన్నికలలో, ఒక ప్రధాన పోటీదారు ఎన్నికల రిగ్గింగ్ గురించి, మరింత ప్రమాదకరంగా బీరు ధరను పెంచడం గురించి మాట్లాడినట్లు చూపారు. ఇది ఆయన ఓటమికి కారణమైంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నకిలీ వాయిస్ అమెరికా ప్రైమరీలలో ఓటు వేయవద్దని ప్రజ లను కోరింది. 2016 కేంబ్రిడ్జ్ అనలిటికా(డేటా స్కాండల్) వైఫల్యానికి చెందిన జ్ఞాపకాలు ఇంకా తాజాగా ఉన్నాయి. పెద్ద ఎన్నికలు సమీపి స్తున్నందున ఇవి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి.కటకటాల్లో ఉండి కూడా, దేశవ్యాప్తంగా ప్రచారం చేయడానికి జనరేటివ్ ఏఐని ఉపయోగించుకోవడం ద్వారా, ప్రజాస్వామ్యాన్ని అణచివేశానని తనపై వచ్చిన కథనాన్ని ఇమ్రాన్ ఖాన్ వమ్ముచేయగలిగారు. తన ఓటర్లను బయటకు వచ్చి తన పార్టీకి ఓటు వేయమని ఇమ్రాన్ కోరిన దృశ్యాలను రూపొందించడానికి జనరేటివ్ ఏఐని ఉపయోగించుకున్నారు. ఇది యూట్యూబ్‌తోపాటు ఇతర ఆన్ లైన్ ఛానెళ్లలో విస్తృతంగా షేర్ అయింది. ప్రజలు ఆయన పిలుపును విని రికార్డు సంఖ్యలో బయటకు వచ్చారు. ఆయన అభ్య ర్థులకు ఆశ్చర్యకరమైన విజయాలు అందించారు. ప్రజాస్వా మ్యాన్ని నాశనం చేసే పాత్రకు భిన్నంగా, కృత్రిమ మేధస్సును ఎలా ఉప యోగించుకోవచ్చో పాకిస్తాన్ చేసి చూపించింది.డీప్‌ఫేక్‌ల విధ్వంసక శక్తిని నేను తిరస్కరించడం లేదు. భారత్‌లో, ఇతర దేశాల్లోని ఎన్నికలలో చర్చను ప్రేరేపించడానికీ, కథనాలను రూపొందించడానికీ వాటిని ఉపయోగిస్తారని నేను భయ పడుతున్నాను కూడా. అయినప్పటికీ, ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన ఎన్నికల ప్రక్రియను మెరుగుపరచడానికి కృత్రిమ మేధ చాలా సాయపడగలదు. పాకిస్తాన్ ఉదాహరణ దీనికి సంబంధించి ఒక సృజనాత్మక మార్గం. ఎన్నికల్లో పారదర్శకతను, సమ్మిళితత్వాన్ని, సమర్థతను పెంపొందించడానికి కూడా ఏఐని ఉపయోగించవచ్చు.దాని అధునాతన డేటా విశ్లేషణ సామర్థ్యాలు ఎన్నికల సంబంధిత డేటాను నిజ సమయంలో పర్యవేక్షించగలవు. మోసపూరిత కార్యా చరణను సూచించే ఏవైనా అవకతవకలను ఇట్టే గుర్తించగలవు. ఏఐ అల్గారిథమ్‌లు ఓటరు నమోదులు లేదా బ్యాలెట్ సమర్పణలో అక్ర మాలకు సంబంధించిన నమూనాలను గుర్తించగలవు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టమ్‌ల భద్రతను కూడా ఏఐ మెరుగు పరుస్తుంది. అదనంగా, ప్రమాదాలను కనిపెట్టే అల్గారి థమ్‌లు... సంభవించగల సైబర్ ప్రమాదాలను గుర్తించడంలో కూడా సహాయపడతాయి.కృత్రిమ మేధతో నడిచే వ్యవస్థలు వైకల్యాలున్న ఓటర్లకు ప్రాప్యతను కూడా మెరుగుపరుస్తాయి. ఉదాహరణకు, అతిశక్తిమంతమైన వాయిస్ రికగ్నిషన్ సిస్టమ్‌లు దృష్టి లోపం ఉన్న ఓటర్లకు సహాయపడతాయి. రాజకీయ సంభాషణలో సమాజంలోని అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం ఉండేలా చూసేందుకు, జన సమూహాలలో ప్రజల అభిప్రాయాన్ని అంచనా వేయడానికి కూడా కృత్రిమ మేధను అన్వయించవచ్చు.ఎన్నికల నిర్వహణ లాజిస్టిక్స్ వంటివాటిని కూడా అనుకూలపర్చవచ్చు. ఖర్చులు ఆదా చేయవచ్చు. ఇది భారతదేశం వంటి పెద్ద దేశాలకు చాలా ముఖ్యమైనది. ఓటరు నమోదును, ధ్రువీకరణను మరింత సమర్థవంతంగా చేయడంలో కృత్రిమ మేధ సహాయపడుతుంది. అర్హతను ధ్రువీకరించడానికి అవసరమైన డేటాను సరైన సమయంలో విశ్లేషించడం ద్వారా పొడవాటి క్యూలు లేకుండా చేస్తుంది.చివరగా, కృత్రిమ మేధ అనేది ద్వంద్వ వినియోగ సాంకేతికతను కలిగివున్నది. అపారమైన విధ్వంసక శక్తితో పాటు భారీ ప్రయో జనాలను ఇది కలిగి ఉంది. ఎన్నికలపై దాని ప్రతికూల ప్రభావాన్ని డీప్‌ఫేక్‌ల రూపంలో మనం చూడటానికి ప్రయత్నిస్తున్నప్పుడు, మన ప్రజాస్వామ్యాలను అది ఎలా మెరుగుపరుస్తుందో కూడా చూడాలి.

# కుప్పంలో చెమటోడుస్తున్న భరత్

తిరుపతి, ఏప్రిల్ 13 కుప్పం?. తెలుగుదేశం పార్టీ కంచుకోట?. పార్టీ అధినేత చంద్రబాబుకు పెట్టని కోట. శత్రు దుర్భేద్యంగా చంద్రబాబు నిర్మించుకున్న కుప్పంలో ఈ సారి అసెంబ్లీ ఫైట్ తీవ్ర ఉత్కంఠగా మారుతోంది. టీడీపీ ఆవిర్భావం తర్వాత ఇంతవరకు పసుపు జెండా తప్ప మరో జెండా ఎరుగరు కుప్పం ఓటర్లు. కుప్పం ఎమ్మెల్యేగా ఉంటూనే మూడుసార్లు ముఖ్యమంత్రి పీఠం అధిరోహించారు చంద్రబాబు. 1989లో కుప్పంలో అడుగుపెట్టిన చంద్రబాబు ఇప్పటివరకు ఏడుసార్లు వరుసగా గెలుస్తూనే వస్తున్నారు. ఇప్పుడు 8వ సారి కుప్పంలో పోటీ చేయనున్నారు చంద్రబాబు. ఈ సారి భారీ టార్గెట్‌నే పెట్టుకున్నారు. లక్ష ఓట్ల మెజార్టీతో గెలిచి? నాలుగోసారి సీఎం అవ్వాలన్నది చంద్రబాబు పంతం.ఇక వైసీపీ కూడా కుప్పంపై భారీ ప్రణాళిక రచిస్తోంది. కుప్పంలో చంద్రబాబును అష్టదిగ్బంధం చేసి అటు రాష్ట్రంలో అధికారం సాధించడమే కాకుండా?. కుప్పంలో తొలిసారి జెండా ఎగరేయాలని బలంగా కోరుకుంటోంది. యువనేత, ఎమ్మెల్సీ భరత్‌ను రంగంలోకి దింపింది. గత రెండు ఎన్నికల్లో ఎమ్మెల్సీ భరత్ తండ్రి, రిటైర్డ్ ఐఏఎస్ చంద్రమౌళి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్సీ భరత్ టీడీపీ అధినేతకు సవాల్ విసురుతున్నారు.చిత్తూరు జిల్లాకు శివారున కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దులకు దగ్గరగా ఉండే నియోజకవర్గం కుప్పం. అందుకే ఈ నియోజకవర్గంలో మూడు రాష్ట్రాల సంస్కృతులు సమ్మిళితంగా కనిపిస్తాయి. ముఖ్యంగా కర్ణాటక రాష్ట్రానికి అతి దగ్గరగా ఉండే ఈ ప్రాంతం ఒకప్పుడు అభివృద్ధికి ఎంతో దూరంగా ఉండేది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కుప్పం ఆ పార్టీకి కంచుకోటగా మారింది. 1983, 1985ల్లో రంగస్వామినాయుడు వరుసగా రెండుసార్లు టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచారు. కాగా, తన సొంత ఊరు చంద్రగిరి నుంచి 1978లో కాంగ్రెస్ పార్టీ తరపున తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన చంద్రబాబు.. 1989లో కుప్పం నియోజకవర్గానికి మారారు. అప్పటి నుంచి ఇప్పటివరకు వరుసగా ఏడుసార్లు కుప్పం నుంచి గెలుస్తూ వచ్చారు చంద్రబాబు. మూడు దశాబ్దాలుగా కుప్పం ప్రజలు ఆయనను ఆదరిస్తున్నారు.కుప్పం, రామకుప్పం, గుడుపల్లి, శాంతిపురం మండలాలు ఈ నియోజకవర్గం పరిధిలోకి వస్తాయి. మొత్తం నాలుగు లక్షలకు పైగా జనాభా.. సుమారు రెండు లక్షల 20 వేల ఓటర్లు ఉన్నారు. వ్యవసాయం ఇక్కడి వారి ప్రధాన వృత్తి కాగా, నియోజకవర్గంలో సహజ వనరులు కూడా ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయి. ఇక కర్ణాటక రాజధాని బెంగళూరుకి అతి సమీపంలో ఉండటంతో యువత ఉపాధి కోసం బెంగళూరుపైనే ఎక్కువగా ఆధారపడుతుంటారు. కుప్పంలో సామాజిక సమీకరణాల విషయానికొస్తే? ఇక్కడ బీసీల్లోని వన్నెకుల క్షత్రియ సామాజికవర్గం ఓటింగ్ ఎక్కువ. దాదాపు 65 వేల నుంచి 70 వేలు ఓట్లు ఈ సామాజికవర్గానివే ఉన్నాయి.ఇక ప్రత్యర్థి ఎవరైనా చంద్రబాబుదే ఇక్కడ పైచేయిగా వస్తోంది. వైసీపీకి ముందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు చంద్రబాబుకు గట్టిపోటీ ఇచ్చేవారు. సుబ్రహ్మణ్యం రెడ్డి అనే కాంగ్రెస్ నేత 15 ఏళ్లపాటు చంద్రబాబును ఢీకొట్టారు. 2014లో వైసీపీకి సీన్‌లోకి రావడంతో చంద్రబాబుకు ప్రత్యర్థిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చంద్రమౌళి తెరపైకి వచ్చారు. 2014, 2019 ఎన్నికల్లో పోటీ చేసిన చంద్రమౌళికి అపజయమే ఎదురైంది. వన్నెకుల సామాజిక వర్గానికి చెందిన చంద్రమౌళి? చంద్రబాబు మెజార్టీని తగ్గించడంలో సక్సెస్ అయ్యారు.వాస్తవానికి చంద్రబాబు మెజార్టీ ప్రతి ఎన్నికకు తగ్గుతూ వస్తోంది. కానీ, విజయం మాత్రం బాబునే వరిస్తోంది. 1989 ఎన్నికల్లో చంద్రబాబుకు అత్యల్పంగా 6 వేల 918 ఓట్ల మెజారిటీ దక్కగా, 1999 ఎన్నికల్లో అత్యధికంగా 65 వేల 687 ఓట్ల మెజారిటీ దక్కింది. ఇక ఆ తర్వాత క్రమంగా చంద్రబాబు మెజార్టీ తగ్గుతూ గత ఎన్నికల్లో 30 వేలకు వచ్చింది. ఐతే ఈసారి లక్ష ఓట్లు మెజార్టీ తెచ్చుకోవాలని టార్గెట్ పెట్టారు చంద్రబాబు.చంద్రబాబు విజయపరంపరకు బ్రేక్ పడకపోయినా, వైసీపీ ఆవిర్భావం తర్వాత కుప్పంలో బాబు ఆధిపత్యానికి చెక్ చెప్పే పరిస్థితికి ఎదిగింది వైసీపీ. 2014లో చంద్రబాబుకు ప్రత్యర్థిగా పోటీ చేసిన చంద్రమౌళి?. 55 వేల ఓట్లు సాధించారు. గత ఎన్నికల్లో సుమారు 70 వేలు ఓట్లు కొల్లగొట్టారు. గత 35 ఏళ్లలో చంద్రబాబుకు ప్రత్యర్థులుగా పోటీ చేసిన ఏ ఒక్కరికి 50 వేల ఓట్లు రాలేదు. ఆ రికార్డును బద్ధలుకొట్టిన చంద్రమౌళి 50 వేల ఓట్ల మైలురాయిని దాటమే కాకుండా, బాబు మెజార్టీని భారీగా తగ్గించడంలో ప్రధాన భూమిక పోషించారు. ఐతే గత ఎన్నికల తర్వాత అనారోగ్యంతో చంద్రమౌళి మరణించడంతో? ఇప్పుడు ఆయన కుమారుడు భరత్‌ను రంగంలోకి దింపింది వైసీపీ. కుప్పం ఇన్‌చార్జి బాధ్యతలతోపాటు ఎమ్మెల్సీ పదవిని ఇచ్చి నైతిక మద్దతు అందిస్తోంది.ఐతే కుప్పంలో చంద్రబాబును ఓడించడం అంత ఈజీ కాదనే విశ్లేషణలు ఉన్నాయి. ఒకప్పుడు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండే కుప్పంలో ఇప్పుడు ఎంతో మార్పు కనిపిస్తుంది. కుప్పం అభివృద్ధిలో అడుగడుగునా చంద్రబాబు మార్కు కనిపిస్తుంది. నాలుగు మండలాల్లో గ్రామ గ్రామాన విశాలమైన రోడ్లు కుప్పం నియోజకవర్గ ప్రత్యేక ఆకర్షణ. అధునాతన ప్రభుత్వ భవనాలు కుప్పం సొంతం. ఇజ్రాయిల్ సేద్యం, మైక్రో, డ్రిప్ ఇరిగేషన్ వ్యవసాయ విధానాలను కుప్పం వాసులకు పరిచయం చేశారు చంద్రబాబు. ఇంజనీరింగ్, మెడికల్ కళాశాల సైతం కుప్పంలో ఉంది.గత ఏడాదిన్నర కాలంగా మూడు నెలలకోసారి చంద్రబాబు కుప్పంలో పర్యటిస్తున్నారు. సొంత ఇంటి నిర్మాణానికి పూనుకున్నారు. కుప్పం గ్రామస్థాయి నేతలతోనూ చంద్రబాబుకు నేరుగా సంబంధాలున్నాయి. వారిని పేరు పెట్టి పిలిచేంత సాన్నిహిత్యం ఉంది. కుప్పం ప్రజలు కూడా చంద్రబాబును తమవాడిగానే భావిస్తుంటారు. కుప్పంకు ఎప్పుడు వచ్చినా తాను ఫుల్ రీఛార్జ్ అవుతానని చంద్రబాబు నాయుడు చెప్పుకుంటారు.కుప్పంలో చంద్రబాబు ఎంత స్ట్రాంగ్ అయినా.. గత ఐదేళ్లలో అధికార బలంతో వైసీపీ కూడా పుంజుకున్నట్లే కనిపిస్తోంది. కుప్పం మున్సిపాలిటీతోపాటు పంచాయతీ ఎన్నికల్లో హవా చూపింది. చంద్రబాబు చిరకాల రాజకీయ శత్రువు, మంత్రి పెద్దిరెడ్డి కుప్పంపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో టీడీపీ జోరుకు కళ్లెం వేయగలిగింది. టీడీపీ కంచుకోటల్లాంటి గ్రామాల్లో వైసీపీ అడుగులు వేసింది. 30 ఏళ్లుగా చంద్రబాబు నాయుడు కుప్పంకు ఏమీ చేయలేదంటూ వైసీపీ ప్రచారం మొదలెట్టింది.మొత్తానికి కుప్పంలో ఈసారి పోటీ ఆసక్తికరంగా మారింది. బాబు టార్గెట్ పెట్టుకున్న లక్ష ఓట్ల మెజార్టీ సాధిస్తారా? లేక గత రెండు ఎన్నికల్లోనూ గట్టి పోటీనిచ్చిన వైసీపీ ఈ సారి మరింత పట్టుబిగిస్తుందా? అనేది ఉత్కంఠ రేపుతోంది. ఏది ఏమైనా టీడీపీ అధినేతకు సొంత నియోజకవర్గంలో బలమైన ప్రత్యర్థిని తయారు చేయడంలో వైసీపీ సక్సెస్ అయిందనే విశ్లేషణలు ఉన్నాయి. మరి ఈ బలం బాబును ఓడించేంత స్థాయిలో ఉందా? అనేది మాత్రం ప్రశ్నార్థకం. విశ్లేషణలు ఎలా ఉన్నా? పార్టీల అంచనాలు ఏవైనా సరే.. వరుసగా 8వ సారి పోటీ చేస్తున్న చంద్రబాబు మెజార్టీ ఎంతన్నదే అందరిలోనూ ఆసక్తి పుట్టిస్తోంది.

# ధర్మాన అడ్డాలో గెలుపు ఎవరిది..?

శ్రీకాకుళం, ఏప్రిల్ 13 ఆ ఇద్దరి నేతలది ఒకే ఊరు. ఎమ్మెల్యే పదవికి హోరాహోరీగా తలపడుతున్నారు. ఒకరిది సుదీర్ఘ రాజకీయ నేపథ్యం?. రాష్ట్రస్థాయి పదవులను చేపట్టిన అనుభవమైతే.. ఇంకొకరిది సామాన్య కుటుంబం.. బడా నేతలను ఎదిరించి ఎమ్మెల్యేగా గెలిచిన చాకచక్యం. గత రెండు ఎన్నికల్లో ఒకరిపై ఒకరు పైచేయి సాధించగా, ఈ ఎన్నికల్లో మరోసారి నువ్వా-నేనా అన్నట్టు ఢీకొడుతున్నారు. ఇంతకీ ఆ నియోజకవర్గం ఏది? కాబోయే ఎమ్మెల్యే ఎవరు?శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం రాజకీయ సంచలనాలకు కేంద్రం. నరసన్నపేట, పోలాకి, జలుమూరు, సారవకోట మండలాలు ఉన్న ఈ నియోజకవర్గంలో సుమారు 2 లక్షల 13 వేల ఓట్లు ఉన్నాయి. అత్యధికంగా వెలమ సామాజికవర్గం ఓటర్లు ఉండగా, రెండో స్థానంలో కళింగ, మూడో స్థానంలో కాపు ఓటర్లు ఉన్నారు. 1952లో జరిగిన తొలి ఎన్నికల్లో తప్ప మిగిలిన అన్ని ఎన్నికల్లోనూ వెలమ సామాజికవర్గం నేతలే ఎమ్మెల్యేలుగా ఎన్నికవుతూ వస్తున్నారు.ముఖ్యంగా ధర్మాన కుటుంబంతోపాటు, బగ్గు, శిమ్మ కుటుంబాలే ఎక్కువ కాలం ఎమ్మెల్యే పదవులను అనుభవించారు. ప్రస్తుత రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు సొంత నియోజకవర్గమైన నరసన్నపేట నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు ధర్మాన. 1989, 1999 ఎన్నికల్లో నరసన్నపేట నుంచి గెలిచిన ధర్మాన 2004 నుంచి శ్రీకాకుళం నియోజకవర్గానికి మారారు. ఇక ప్రస్తుతం పరస్పరం తలపడుతున్న ఇద్దరు నేతల్లో వైసీపీ అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ మాజీ ఉప ముఖ్యమంత్రి కాగా, టీడీపీ అభ్యర్థి బగ్గు రమణమూర్తి గతంలో ఎమ్మెల్యేగా పనిచేశారు.ధర్మాన కృష్ణదాస్, బగ్గ రమణమూర్తి మూడోసారి పరస్పరం తలపడుతున్నారు. ఒకే గ్రామానికి చెందిన ఈ ఇద్దరు నేతలు 2014లో ముఖాముఖి తలపడితే బగ్గు రమణమూర్తిని విజయం వరించింది. ఇక రెండోసారి గత ఎన్నికల్లో మళ్లీ ఈ ఇద్దరి మధ్యే పోటీ జరగ్గా? ధర్మాన కృష్ణదాస్ ఎన్నికయ్యారు. మొత్తం నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కృష్ణదాస్? సీఎం జగన్ క్యాబినెట్ లో డిప్యూటీ సీఎంగా పనిచేశారు. మూడేళ్ల తర్వాత మంత్రివర్గ పునర్వవస్థీకరణలో కృష్ణదాస్ తప్పుకుని ఆయన సోదరుడు ధర్మాన ప్రసాదరావు మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఇక నరసన్నపేట నుంచి ధర్మాన కృష్ణదాస్, బగ్గు రమణమూర్తి మధ్య మూడోసారి పోటీ జరుగుతోంది. ఈ పోటీలో ఎవరిది పైచేయి అవుతుందనేది ఉత్కంఠ రేపుతోంది. నియోజకవర్గంలో ధర్మాన కుటుంబానికి గట్టిపట్టు ఉండగా, ఐదేళ్లు ఎమ్మెల్యేగా గెలిచిన బగ్గు రమణమూర్తి కూడా సౌమ్యుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు.ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా పనిచేస్తున్న ధర్మాన కృష్ణదాస్? ఈ ఎన్నికల్లో తన కుమారుడిని పోటీకి పెట్టాలని భావించారు. కానీ, సీఎం జగన్? కృష్ణదాస్‌నే మరోసారి పోటీ చేయమని ఆదేశించడంతో రంగంలోకి దిగాల్సి వచ్చిందంటున్నారు. సీఎం జగన్‌కు అత్యంత నమ్మకస్తుడిగా పేరున్న కృష్ణదాస్ కూల్ పాలిటిక్స్ చేస్తుంటారనే పేరు తెచ్చుకున్నారు. ఐతే ఎన్నడూ లేనట్లు ఈ సారి ఎన్నికల్లో ధర్మాన కొంత ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు. ముఖ్యంగా సోదరుడు ధర్మాన ప్రసాదరావు వర్గంతో కొంత గ్యాప్ ఉందనే ప్రచారం జరుగుతోంది.మరోవైపు సొంత పార్టీలో కొందరు ద్వితీయశ్రేణి నేతలు ధిక్కార స్వరం వినిపిస్తుండటం చర్చనీయాంశమవుతోంది. మండల స్థాయిలో కీలక పదవుల్లో ఉన్న నేతలు, రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవులను అనుభవిస్తున్న వారే కృష్ణదాసుకు కంట్లో నలుసులా మారడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఐతే పార్టీలో వర్గాలు ఉండటం చాలా కామన్ అన్నట్లు అన్నింటిని లైట్‌గా తీసుకుంటున్న ధర్మాన కృష్ణదాస్.. తన పని తాను చేసుకుపోతున్నారు. కలిసివచ్చిన వారిందరికీ ప్రాధాన్యమిస్తూ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. గత ఐదేళ్లలో ఎంతో అభివృద్ధి చేశామని? ఎన్నికల నాటికి అంతా సర్దుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గత ఎన్నికల ఫలితమే రిపీట్ అవుతందని ధీమా ప్రదర్శిస్తున్నారు.ఇక టీడీపీ నుంచి మూడో సారి బరిలో దిగతున్నారు బగ్గు రమణమూర్తి.. గ్రామస్థాయి నుంచి రాజకీయాలు చేసిన రమణమూర్తి 2014-19 మధ్య ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆ సమయంలో నియోజకవర్గంపై పట్టు పెంచుకున్నారు. వాస్తవానికి నరసన్నపేట నియోజకవర్గం ధర్మాన కుటుంబ సభ్యుల అడ్డాగా చెబుతారు. కానీ, పోటీ చేసిన తొలిసారే ధర్మాన కృష్ణదాస్‌పై విజయం సాధించడం ద్వారా రమణమూర్తి సత్తా చాటుకున్నారు. గత ఎన్నికల్లో ఫ్యాన్ సునామీతో ఓడిపోయిన రమణమూర్తి? ఈ సారి విక్టరీపై చాలా ఆశ పెట్టుకున్నారు. ముఖ్యంగా అధికార పార్టీలో ఉన్న లుకలుకలే తనకు కలిసివస్తాయనే అంచనాతో ఉన్నారు రమణమూర్తి. గత ఐదేళ్లలో నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, తాను ఎమ్మెల్యేగా చేసిన పనులను కూడా వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని విమర్శలు గుప్పిస్తున్నారు.మొత్తానికి నరసన్నపేట నియోజకవర్గంలో హోరాహోరీ పోటీ కనిపిస్తోంది. ధర్మాన కోటను బద్ధలుకొట్టిన బగ్గు రమణమూర్తి మరోసారి చాన్స్ ఇవ్వాలని కోరుతుంటే.. తమ కంచుకోటను కాపాడుకోడానికి ధర్మాన కుటుంబం కూడా శక్తివంచన లేకుండా పనిచేస్తోంది. ఒకే గ్రామం, ఒకే సామాజికవర్గానికి చెందిన ఈ ఇద్దరిలో ఎవరిది పైచేయి కాబోతుందనేది ఆసక్తిరేపుతోంది.

# షర్మిళలలో భయం ఎందుకు.!

కడప, ఏప్రిల్ 13 కడప పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న వైఎస్ షర్మిలకు తొలిసారి సొంత జిల్లాల్లో జనం నుంచి వినిపిస్తున్న స్పందన అర్థమవుతుంది. నాడి తెలిసిపోయినట్లుంది. ఆమె కడప నుంచి పోటీ చేయడమే అతి పెద్ద రాజకీయ సాహసమని ఆమె కూడా అంగీకరించే పరిస్థితులు నెలకొన్నాయి. తన సోదరుడు, జగన్ ను ఎదిరించి అక్కడ పోటీ చేసి నిలబడటమంటే ఆషామాషీ విషయం కాదన్నది ఆమెకు తెలిసొచ్చింది. జగన్ ను కాదని కడప జిల్లాలో ప్రస్తుతమున్న పరిస్థితుల్లో తాను నెగ్గుకు రాలేనన్న సత్యం బోధపడినట్లుంది. అందుకు ఆమె రోడ్ షోలలో యువకుల నుంచి వస్తున్న అభిప్రాయాలను విని షాక్ అవుతున్నారుకడప జిల్లా నుంచి ఉన్న ముఖ్యమంత్రి జగన్ కు వ్యతిరేకంగా తాము ఎలా ఓటేస్తామంటూ నేరుగా ప్రశ్నిస్తున్నారు. తెలంగాణలో పార్టీ పెట్టి అక్కడ ఎందుకు పోటీ చేయలేదని ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును ఛార్జిషీటులో చేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో చేరడమేంటని షర్మిల ఎదుటే మైకును తీసుకుని కొందరు ప్రశ్నిస్తుండటంతో ఆమె అవాక్కవుతున్నారు.



పలుకుబడిలోనూ, ధనంలోనూ జగన్ ను ఎదుర్కొనడం.. అందులోనూ కడప గడపలో సాధ్యం కాదన్నది షర్మిలమ్మకు అర్థమయినట్లుంది. ఆమె తన చెల్లెలు వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె తో కలసి ప్రచారం చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో పెద్దగా రెస్పాన్స్ రాకపోవడాన్ని గమనించిన షర్మిలమ్మ కొంత వెనక్కు తగ్గారు. దీంతో వైఎస్ షర్మిల కడప జిల్లా మాత్రమే కాదు ఏపీలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై చర్చించేందుకు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో భేటీ అయ్యారు. తన రాజకీయ భవిష్యత్ పై ఆమె డీకే తో చర్చించినట్లు తెలిసింది. అటు కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాక, ఇటు ఏపీలోనూ రాదని తెలిసి తాను చే?స్తున్న ఈ సాహసానికి పార్టీ నుంచి తనకు లభించే అవకాశాలపై కూడా ఆమె కూలంకషంగా డీకే శివకుమార్ తో చర్చించినట్లు చెబుతున్నారు. ప్రచారాన్ని పక్కన పెట్టి బెంగళూరుకు వెళ్లి ప్రత్యేకంగా సమావేశమై వైఎస్ షర్మిల తన రాజకీయ పరిస్థితి గురించి కూడా ఆమె వివరించినట్లు తెలిసింది. తనకు కర్ణాటక నుంచి రాజ్యసభకు పంపుతారని హామీ ఇచ్చి ఏపీ కాంగ్రెస్ చీఫ్ గా చేశారని, అయితే దానికి కూడా తాను కట్టుబడి ఉండి పార్టీ కోసం శ్రమిస్తున్నానని, అందుకు తనకు రాజకీయంగా లభించే లాభం ఏమిటన్న విషయం కూడా ఆమె డీకే తో జరిపిన చర్చల సందర్భంగా ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. షర్మిలమ్మకు ఏపీలో కాంగ్రెస్ ను కనీస స్థాయికి తీసుకెళ్లే తన ప్రయత్నం ఫలించదని కూడా తెలిసింది. సొంత జిల్లా కడపలోనే ఇలా ఉంటే రాష్ట్రం మొత్తం మీద ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఏ మేరకు ఆదరిస్తారన్నది ఆమెకు అర్థమయిందని, అందుకే ఆమె తన రాజకీయ భవిష్యత్ గురించి చర్చించడానికి హుటాహుటిన బెంగళూరు వెళ్లి డీకేతో సమావేశమయ్యారంటున్నారు. మరి షర్మిలమ్మకు ఆలస్యంగా విషయం అర్థమయిందా? కాంగ్రెస్ అధినాయకత్వం ఆదరిస్తుందా? అన్నది మాత్రం తెలియాల్సి ఉంది.

# ప్రజాశాంతికి కుండ గుర్తు



విజయవాడ, ఏప్రిల్ 13 తమ పార్టీ కి ఎన్నికల సంఘం కుండ గుర్తు కేటాయించినట్టు ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కేఏ పాల్ పేర్కొన్నారు. ఆయన రైల్వే న్యూ కాలనీలో గల పార్టీ కార్యాలయంలో ) జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తమ పార్టీకి కుండ గుర్తు కేటాయించిన ఎన్నికల సంఘం అధికారులు, హై కోర్టు న్యాయమూర్తులకు ధన్య వాదాలు తెలిపారు. కుండలు తయారు చేసే కుమ్మరి మాదిరిగానే తాను కూడా ప్రజలు జీవితాలు తీర్చి దిద్దుతానని అన్నారు. విశాఖపట్నంలోని రైల్వే న్యూ కాలనీలో కేఏ పాల్ మీడియాతో మాట్లాడారు.ప్రజలు ఫ్యాన్లకు (వైసీపీని ఉద్దేశించి) ఉరి వేసుకుని చనిపోయినట్టు కేఏ పాల్ ఎద్దేవా చేశారు. గ్లాసులు (జనసేనను ఉద్దేశించి) పగిలి పోయాయి. సైకిళ్లకు (టీడీపీ) ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. కోర్టులో కేసు వేసి కుండ గుర్తు సాధించానని అన్నారు. ఉచిత విద్య, వైద్యం, నిరుద్యోగులకు ఉపాధి స్టీల్ ప్లాంట్ అనుబంధంగా వెయ్యి కంపెనీల ద్వారా ఉపాధి కల్పిస్తామని అన్నారు. ప్రజలు మోదీ, కేసీఆర్, జగన్ కు అవకాశం ఇచ్చారు. ప్రజా శాంతి పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలి అని కోరారు. ప్రధాన పార్టీల్లో టిక్కెట్లు రాని వారు మా పార్టీలో చేరడానికి వస్తున్నారు. రుషికొండలో కొండ మాయం చేశారు. కుటుంబ, కుల పాలనకు చరమ గీతం పాడాలి. స్టీల్ ప్లాంట్ భూములను అమ్మేస్తున్నారు. కంపెనీలు అహ్మదాబాద్ తరలిపోతున్నాయి. బొత్స సత్యనారాయణ కుటుంబం ఇన్నాళ్లు శ్రీకాకుళంలో దోచుకుని ఇప్పుడు విశాఖ వచ్చింది" అని కేఏ పాల్ ఆరోపించారు. ఈ మీడియా సమావేశంలో పార్టీ నాయకులు యేసు పాదం, శుభాకర్, బాబు రావు, జిలు కర రవి కుమార్, బాబుజీ రావు పాల్గొన్నారు

# శ్రీశైలమల్లన్న రాబడి 3.87 కోట్లు

## హుండీలలెక్కింపుల్లో 15 రోజులకు భక్తులు సమర్పించిన కానుకలు

శ్రీశైలం ఏప్రిల్ 13 శ్రీశైలభ్రమరాంబామల్లికార్జున స్వామివార్ల ఉభయదేవాలయాల హుండీలలెక్కింపు అక్కమహాదేవి అలంకారమండపములో శుక్రవారం ఉదయంనుండి ప్రారంభించగా రూ.3,87,52,761/-లు నగదు రాబడి వచ్చింది. అదేవిధంగా 263 గ్రాముల 900 మిల్లిగ్రాముల బంగారు,9 కేజీల 700 గ్రాముల వెండితో పాటు వివిధ విదేశీ కరెన్సీకూడా లభించినట్లు కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు తెలిపారు.భక్తులు కానుకల రూపేణా స్వామివార్ల కు 15 రోజులలో సమర్పించుకున్నదని సమకూరినదని కార్యనిర్వహణాధికారి తెలిపారు.ఈ హుండీలలెక్కింపు కార్యక్రమాన్ని పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు మధ్య సిసికెమెరాల నిఘాతోలెక్కింపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు, డిప్యూటి కార్యనిర్వహణాధికారి అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, శివసేవకులు పాల్గొన్నారు.



# సైకిల్ కు రెబల్స్ బెడద

విజయవాడ, ఏప్రిల్ 13 ఏపీలో పొత్తులు, కూటముల మధ్య సీట్ల సర్దుబాటు కారణంగా టిక్కెట్లు పొందలేని నేతలు రెబల్స్ గా మారుతున్నారు. అంతకంతకూ వీరి సంఖ్య పెరుగుతోంది. ఉండి నియోజకవర్గంలో ఎమ్మెల్యే రామరాజుకే సీటు ఇవ్వాలంటూ ఆయన అనుచరులు ఆందోళన చేస్తున్నారు. రఘురామకు అక్కడ టిక్కెట్ కేటాయించబోతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. న్యాయం చేస్తామని చెప్పినా రామరాజు అనుచరులు పట్టు వీడటం లేదు. ఇప్పటికే ఉండి నియోజకవర్గం నుంచి వేటుకూరి శివరామరాజు అనే మరో అభ్యర్థి రెబల్ గా బరిలో ఉంటానని ప్రకటించి ప్రచారం కూడా చేసుకుంటున్నారు. ఇప్పుడు ఒక్క ఉండిలోనే ఇద్దరు రెబల్ అభ్యర్థులు అయ్యే అవకాశం కనిపిస్తోంది. అల్లూరు జిల్లాలోని టిడిపిలోనూ అసమ్మతి సెగ కొనసాగుతోంది. అరకులోయ టిడిపిలో టికెట్ చిచ్చు పెట్టింది. ప్రస్తుతం ఇంచార్జ్‌గా ఉన్న దొన్ను దొర.. తిరుగుబావుటా ఎగురవేశారు. కూటమి అభ్యర్థిపై ఇండిపెండెంట్‌గా పోటీకి సై అంటున్నారు. హైదరాబాద్‌లోని ఇంటికి పిలిచి ఓఒఅ ఇస్తామని తనకు చెప్పినా.. చంద్రబాబును నమ్మొద్దని కేడర్ చెబుతోందని ఆయన అన్నారు. చంద్రబాబు మొదట దొన్నుదొరకే టిక్కెట్ ప్రకటించారు. కానీ అనూహ్యంగా ఈ సీటు బీజేపీ కోటాలోకి వెళ్లింది. మరో ఎస్టీ నియోజకవర్గం అయిన పాడేరులో రెబల్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నట్టు పాడేరు ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి ప్రకటన చేశారు. అక్కడ టీడీపీకే స్థానం వచ్చిన అభ్యర్థిగా ఇతరులకు చాన్స్ ఇవ్వడంతో గిడ్డి ఈశ్వరి అసంతృప్తికి గురయ్యారు. అనకాపల్లి జిల్లా మాడుగుల టీడీపీలో అసంతృప్తి నెలకొంది. కార్యకర్తల సమావేశంలో మాజీ ఓఒం గవిరెడ్డి రామానాయుడు కంటతడి పెట్టారు. కష్టకాలంలో కూడా పార్టీ కోసం కృషి చేశానని భావోద్వేగానికి గురయ్యారు. పార్టీని నమ్ముకుంటే.. అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజుల్లో టికెట్ ఇవ్వకపోతే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని అల్టిమేటం జారీ చేశారు. రాజంపేటలో టిడిపి అసమ్మతి నేత బత్యాలతో ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మంతనాలు జరిపారు. బత్యాలను రాజంపేట అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. కాకినాడ జిల్లా అనపర్తి, ఏలూరు జిల్లా గోపాలపురం సహా అనంతపురంలోనూ టిడిపి నేతలు తిరుగుబావుటా ఎగురవేస్తున్నారు. ఒకవేళ టికెట్ ఇవ్వలేని పక్షంలో తమకు ప్రత్యామ్నాయం చూపాలని కొందరు డిమాండ్ చేస్తుంటే.. మరికొందరు మాత్రం కచ్చితంగా పోటీలో ఉంటామని చెబుతున్నారు. వీరందర్నీ బుజ్జగించేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. పార్టీ నేతలను పంపి.. మాట్లాడుతున్నారు. అయితే కొంత మంది మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ పోటీ చేయాలని అనుకుంటున్నారు. అందుకే ఇండిపెండెంట్ల బెడద టీడీపీకి ఎక్కువగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## కమ్యూనిస్టుల ఓటు బ్యాంకు.. చేటు ఎవరికి..

విజయవాడ, ఏప్రిల్ 13 ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు ఇంకా నెల రోజులు మాత్రమే ఉన్నాయి. ఇప్పటికే అన్ని పార్టీలూ తమ అభ్యర్థులను ప్రకటించాయి. అయితే ఈసారి కమ్యునిస్టు పార్టీలైన సీ?పీఐ, సీపీఎంలు కాంగ్రెస్ పార్టీతో కలసి పొత్తు పెట్టుకున్నాయి. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎంలు కలసి ఈ ఎన్నికల బరిలోకి దిగనున్నాయి. అయితే కొన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ కన్నా కమ్యునిస్టుల బలం ఎక్కువగా ఉంది. కాంగ్రెస్ ఓట్లు ఇతర పార్టీలకు బదిలీ అవుతాయోమో కాని, కమ్యునిస్టులు ఓట్లు మాత్రం సాలిడ్ గా ఆ పార్టీ అభ్యర్థులకే పడతాయి. అందుకే ఇప్పుడు ఏపీలో కమ్యునిస్టుల ప్రభావం ఏఏ నియోకవర్గాల్లో ఉంటుందన్న చర్చ జరుగుతుంది. విజయవాడ నగరంలో కమ్యునిస్టులు బలంగానే ఉన్నారు. వాళ్లు కార్పొరేషన్ ఎన్నికల్లోనూ కొన్ని వార్డులను కైవసం చేసుకున్నారు. ఈసారి రెండు పార్టీలూ విజయవాడ నగరం పరిధిలోని రెండు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో సీపీఐ బలంగా ఉంది. అక్కడ ఈ ఎన్నికల్ల ప్రస్తుతం సీపీఐ పోటీకి దిగుతుంది. గతంలోనూ ఇక్కడ నుంచి సీపీఐ అభ్యర్థి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. నాసర్ వలి, సుబ్బరాజు వంటి వారు ఎన్నికయ్యారు. దీంతో ఈసారి బీజేపీ అభ్యర్థి ఓట్లకు కమ్యునిస్టులు గండి కొట్టే అవకాశముందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఓట్లు కనీసం చీల్చితే అది చివరకు బీజేపీ అభ్యర్థి విజయంపై ప్రభావం ఉంటుందని చెబుతున్నారుఅలాగే విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి కూడా సీహెచ్ బాబూరావు సీపీఎం నుంచి బరిలోకి దిగుతున్నారు. ఈయన కూడా ప్రభావం చూపేనేత. ఆయన సామాజికవర్గం పరంగా కూడా కొంత ప్రభావం చూపగలిగిన నేత కావడంతో సెంట్రల్ నియోజకవర్గంలో ఎవరికి దెబ్బ పడుతుందన్న అంచనాలు మాత్రం పైకి అందడం లేదు కానీ, వైసీపీ, టీడీపీలకు మాత్రం ఇక్కడ ఆయన షాక్ ఇచ్చే అవకాశముంది. అలాగే పక్కనే ఉన్న గన్నవరం నుంచి కూడా కమ్యునిస్టులు పోటీ చేస్తున్నారు. ఇక్కడ పుచ్చలపల్లి సుందరయ్య గెలిచిన నియోజకవర్గం కావడంతో కమ్యునిస్టుల ఓట్లు చీలిపోతే ఎవరికి నష్టం అన్న దానిపై జోరుగా చర్చలు జరుగుతున్నాయి ఎన్నికల వేళ ఫ్యాన్ పార్టీలో గందరగోళం మంగళగిరిలోనూ... అదే సమయంలో టీడీపీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పోటీ చేస్తున్న మంగళగిరి నియోజకవర్గం నుంచి కూడా కమ్యునిస్టులు బరిలోకి దిగుతున్నారు. ఇక్కడ కూడా వాళ్ల ప్రభావాన్ని తీసిపారేయలేం. ఇక్కడా కమ్యునిస్టుల గతంలో గెలిచారు. ఇక్కడ టీడీపీ, వైసీపీ బలంగా ఉన్నాయి. అయితే కమ్యునిస్టులు ఎంత మేరకు ఓట్లు చీలుస్తారన్నది మాత్రం తెలియడం లేదు. కానీ ప్రధాన పార్టీల అభ్యర్థులు గుండెల్లో మాత్రం ఎర్ర జెండాలు భయం పుట్టిస్తున్నాయి. అలాగే రంపచోడవరం వంటి ప్రాంతంలోనూ కమ్యునిస్టు ఓట్లు చీలితే దాని ఎఫెక్ట్ ఎవరిపై ఉంటుందన్న దానిపై వైసీపీ, టీడీపీలు ఎవరికి వారు సర్వేలు చేయించుకుంటున్నాయి. మొత్తం మీద తాము గెలవలేకపోయినా... ఓడించే సత్తా మరి ఎర్రన్నలకు ఉందా? అన్నది మాత్రం ఫలితాల తర్వాతనే తెలియనుంది.

## టీడీపీ కి అనుకూలంగా అధికారులున్నారు

ఒంగోలు,బుధవారం రాత్రి ఒంగోలు సమతా నగర్ లో చోటు చేసుకున్న టీడీపీ వైసీపీ ఘర్షణ పై పోలీసులు కేసు నమోదు చేశారు. వైసీపీకు చెందిన పలువురు కార్యకర్తలతో పాటు టీడీపీకు చెందిన పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వైసీపీ కార్యకర్తలను అరెస్ట్ చేయడం పై మాజీ మంత్రి బాలినేని శ్రీనవాసరెడ్డి పిఎస్ కు వెళ్లి పోలీసులను ప్రశ్నించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన టీడీపీ ఒంగోలు ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్లపై ఫైర్ అయ్యారు. జిల్లా ఎస్పీ, కలెక్టర్ కూడా టీడీపీకు అనుకూలంగా పనిచేస్తున్నారని విమర్శించిన ఆయన టీడీపీ నాయకులు ఎస్పీ ఆఫీసు ఎదుట నిర్వహించిన ఆందోళన పై పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# స్వర్ణాంధ్ర సాధికార యాత్ర

అనంతపురం, ఏప్రిల్ 13 స్వర్ణాంధ్రబిసాకారబియాత్ర పేరుతో బస్సు యాత్ర నిర్వహించనున్నారు బాలకృష్ణ. ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాలోని నియోజకవర్గాలలో పర్యటనలు కొనసాగుతాయి. కదిరిలో శ్రీ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి యాత్రను ప్రారంభిస్తారు. బస్సు యాత్ర ఏప్రిల్ కదిరి , పుట్టపర్తి, అనంతపురం నియోజకవర్గాల్లో జరగనుంది., ఏప్రిల్14న బనగానపల్లె, ఆళ్లగడ్డ ,నంద్యాల నియోజకవర్గాల్లో యాత్ర సాగనుంది. ఏప్రిల్15న పాణ్యం, నందికొట్కూరు, కర్నూలు , ఏప్రిల్16నకోడుమూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో బాలకృష్ణ పర్యటించనున్నారు. ఈనెల 17న పత్తికొండ, ఆలూరు ,రాయదుర్గ్ ప్రాంతాల్లనూ పర్యటిస్తారు. మూడోసారి హిందూపురం అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి పోటీ చేస్తున్నారు బాలకృష్ణ. 1985 నుంచి ఎన్టీఆర్ కుటుంబానికి కంచుకోటగా ఉన్న హిందూపురం నుంచి హ్యాట్రిక్ ఖాయమని బాలకృష్ణ అంచనా వేసుకుంటున్నారు. బాలకృష్ణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేసే అవకాశం ఉంది. ఈ నెల 25 నుంచి ఉత్తరాంధ్రలో చేపట్టనున్న ప్రచారంలో ఆయన పాల్గొననున్నారు. 19వ తేదీన హిందూపురంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తారు. హిందూపురంలో బాలకృష్ణను ఓడించడానికి ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి ప్రయత్నిస్తున్నారు. ఆయన హిందూపురంలో వైసీపీని గెలిపించడాన్ని సవాల్ గా తీసుకున్నారు. టీడీపీకి బలమైన ఓటు బ్యాంక్ ఉన్న హిందూపురం పట్టణం, చిలమత్తూరు మండలాల్లో టీడీపీ నేతల్ని చేర్చుకుంటున్నారు. హిందూపురం నియోజకవర్గంటీడీపీకి కంచుకోట. పార్టీ ఆవిర్భావం నుంచి ఇక్కడ ఓటమన్నది లేకుండా ఆ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తూ వస్తున్నారు. ముఖ్యంగా నందమూరి కుటుంబ సభ్యులు ఇక్కడి నుంచి పోటీ చేసి గెలుపొంది అసెంబ్లీకి వెళ్లారు. టిడిపి వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు హిందూపురం నుంచి పోటీ చేసి ముఖ్యమంత్రి అయ్యాడు. ఆయన తర్వాత నందమూరి హరికృష్ణ కూడా ఎమ్మెల్యేగా ఇక్కడి నుంచి గెలుపొందారు. 2014, 2019 ఎన్నికల్లో నందమూరి బాలకృష్ణ రెండు సార్లు గెలిచారు. బాలకృష్ణ కూటమికి స్టార్ క్యాంపెయినర్ కావడంతో మూడు పార్టీల తరపున ప్రచారం చేసే అవకాశాలు ఉన్నాయి. రెండు విడతలుగా ఎమ్మెల్యేగా

ఉన్న బాలకృష్ణ టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో వందల కోట్లతో హిందూపురంలో అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రజల స్వప్నం అయిన నీటి సమస్యను కూడా పరిష్కరించారు. తర్వాత టీడీపీ ఓడిపోయినప్పటికీ ఎమ్మెల్యేగా ఉన్న ఆయన కరోనా సమయంలో ఆస్పత్రులకు ప్రత్యేకైన ఎక్విప్ మెంట్ సొంత డబ్బులతో ఇప్పించారు. షూటింగ్‌ల కారణంగా ఎక్కువగా హిందూపురంలో ఉండనప్పటికీ ఆయన.. క్యాడర్ కు దగ్గరగాఉంటారు. ఎవరి ఇంట్లో శుభకార్యం ఉన్నా హాజరవుతారు. ఆయన అందుబాటులో ఉండరని విమర్శలు చేస్తున్నప్పటికీ.. ప్రజలు ఆయన వైపు మొగ్గుచూపడానికి కారణం.. సమస్యలపై స్పందించడమేనని అంటున్నారు. బాలకృష్ణ స్టార్ క్యాంపెయినర్ కావడంతో తన నియోజకవర్గంతో పాటు ఇతర నియోజకవర్గాల్లోనూ ప్రచారం చేయనున్నారు.

# కూటమిలో ప్రచారంపై చర్చ

విజయవాడ, ఏప్రిల్ 13, ఆంధ్రప్రదేశ్? ఎన్నికల్లో ఎలాగైనా అధికారంలోకి రావాలని భావిస్తున్న ఎన్డీయే కూటమి.. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసుకుంటూ ముందుకు వెళ్తుంది. పొత్తులో భాగంగా సీట్ల సర్దుబాటు తర్వాత కూటమిలో మొదలైన అసంతృప్తి సెగలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటికీ చాలా నియోజకవర్గాల్లో కూటమి పార్టీల అభ్యర్థుల మధ్య అంతర్గతంగా విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. కొన్నిచోట్ల అభ్యర్థులకు సహకరించేది లేదని మిత్రపక్షాల నేతలు స్పష్టం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఇప్పటికి మూడు పార్టీల మధ్య సమన్వయం సరైన విధంగా లేదు. దీంతో క్షేత్రస్థాయిలో ఓట్ల బదిలీ పూర్తిస్థాయిలో జరుగుతుందా లేదా అనే అనుమానంతో మూడు పార్టీల నేతలు ఉన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులకు సహకరిస్తామని అసంతృప్తులు చెబుతున్నప్పటికీ.. వారి నుంచి పూర్తిస్థాయిలో సహకారం ఏ విధంగా ఉంటుందోనని అనుమానాలు కూడా ఉన్నాయి. దీంతో ఈ సమస్యను అధిగమించడంపై మూడు పార్టీలు నేతలు దృష్టి సారించారు. మరోవైపు అసంతృప్తి ఎక్కువగా ఉన్న స్థానాల్లో పలుచోట్ల సీట్ల మార్పుపైనా కూటమి నేతలు ఫొటోస్ పెట్టారు. ఎన్నికలకు మరో నెల రోజులు మాత్రమే గడువు ఉండడంతో పూర్తిస్థాయిలో అన్ని అంశాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో కూటమి పార్టీల నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కీలక అంశాలపై చర్చించారు. సమన్వయ కమిటీలు ఏర్పాటు, ఓట్ల బదిలీ, ఉమ్మడి ప్రచారంపై చర్చించారు.జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరేశ్వరి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్, మాజీమంత్రి సిద్ధార్థ నాథ్ సింగ్ పాల్గొన్నారు. దాదాపు రెండు గంటల పాటు వివిధ అంశాలపై చర్చించిన కూటమి నేతలు.. కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్నికల్లో మూడు పార్టీల మధ్య సమన్వయం కోసం బూత్ లెవల్, అసెంబ్లీ లెవల్ నుంచి పార్లమెంట్ లెవల్ వరకు ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల ప్రచారం, ఎన్నికల నిర్వహణ వ్యవహారాలను పరిశీలించేందుకు, వ్యూహాలను సిద్ధం చేసేందుకు రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఓట్ల బదిలీపై క్షేత్ర స్థాయిలో ఫలితాలు సాధించేలా తీసుకోవాల్సిన చర్యలపై కూడా మూడు పార్టీల నేతలు చర్చించారు. చాలా ప్రాంతాల్లో నేతలు మంచి సమన్వయంతో వెళుతున్నారని.. ఇది మంచి పరిణామం అని నేతలు అభిప్రాయ పడ్డారు.ఉమ్మడి గోదావరి జిల్లాల్లో జరిగిన కూటమి సభల గ్రాండ్ సక్సెస్?పై సంతృప్తి వ్యక్తం చేసిన నేతలు.. ఉమ్మడి సభలు కార్యకర్తలకు

ఉత్సాహాన్ని ఇచ్చాయని అభిప్రాయపడ్డారు. సాధ్యమైనన్ని ఎక్కువ నియోజకవర్గాల్లో ఇదే తరహా ఉమ్మడి ప్రచార సభలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం చేస్తున్న అధికార దుర్వినియోగంపై ఎప్పటికప్పుడు ఎలక్షన్ కమిషన్?కు ఉమ్మడిగా ఫిర్యాదులు చేసి చర్యలు తీసుకునే వరకు పోరాడాలని నిర్ణయించారు. ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేసేలా.. ఎన్నికల సంఘంతో నిరంతరం మాట్లాడుతూ.. రియల్ టైంలో సమస్యలను ఈసీ దృష్టికి తీసుకువెళ్లేలా ప్రణాళిక రూపొందించనున్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో కూటమి తరుపున ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీతో సహా అమిత్ షా, నడ్డా, రాజ్ నాథ్ సింగ్ వంటి అగ్రనేతలు పాల్గొనేలా ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించారు. మూడు పార్టీల పొత్తును ప్రజలు స్వాగతించారని.. అధికార పార్టీ చేసిన తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మడం లేదని నేతలు అభిప్రాయపడ్డారు. 25 పార్లమెంట్ సీట్లు, 160 పైగా అసెంబ్లీ సీట్లు గెలుపే లక్ష్యంగా ప్రచారం, ప్రణాళిక ఉండేలా వ్యూహంతో వెళ్లాలని నిర్ణయం తీసుకున్నారు.

# ఏపీలో ఫ్యామిలీ పాలిటిక్స్..

విజయవాడ, ఏప్రిల్ 13, రాజకీయాల్లో బలం , బలగాన్ని కుటుంబాల ద్వారానే కూడగట్టుకున్న నేతలు ఉన్నారు. ఇలాంటి నేతలు ఏపీలో కాస్త ఎక్కువగా ఉన్నారు ఒక్కో కుటుంబం నుంచి నలుగురు, ఐదుగురు పోటీ చేస్తున్నారు. విచిత్రం ఏమటంటే.. వేర్వేరు పార్టీల నుంచి పోటీ చేస్తున్న వారు కూడా ఉన్నారు. పార్టీలు చేతుల్లో ఉన్న కుటుంబాల సంగతి చెప్పాల్సిన పని లేదు.కుటుంబానికి ఒక్కటే సీటు అని ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు టిక్కెట్ల కసరత్తు సమయంలో ప్రకటించారు. కానీ ఈ నిబంధన అన్ని కుటుంబాలకు వర్తింప చేయలేదు. టిక్కెట్ ఇవ్వకూడదనుకున్నవారికి.. ఇవ్వడం కుదరని వారికే వర్తింప చేశారు. స్వయంగా చంద్రబాబు కుటుంబం నంచే పలువురు పోటీ చే?సతున్నారు. చంద్రబాబునాయుడు కుప్పం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఆయన కుమారుడు నారా లోకేష్ గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం, ఆయన బావమరిది, వియ్యంకుడు నందమూరి బాలకృష్ణ అనంతపురం జిల్లా హిందూపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. బాలకృష్ణ చిన్న అల్లుడు, ఎం భరత్ విశాఖపట్నం లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దిగుతున్నారు. నందమూరి, నారా కుటుంబాలతో బంధుత్వం ఉన్న దగ్గుబాటి పురందేశ్వరి రాజమండ్రి లోక్‌సభ నుంచి బిజెపి తరపున పోటీలో ఉన్నారు.మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు పెద్ద కుమార్తె తణుకు నుంచి పోటీ చేస్తుండగా, ఆయన చిన్నల్లుడు ఏలూరు పార్లమెంటు నుంచి బరిలో ఉన్నారు. ఆయన వియ్యంకుడు పుట్టా సుధాకర్ యాదవ్ కడప జిల్లా మైదుకూరు నుంచి బరిలోకి దిగారు. ప్రస్తుతం టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న కింజరాపు అచ్చెన్నాయుడు టెక్కలి నుంచి, ఆయన అన్న ఎర్రన్నాయుడు కుమారుడు రామ్మోహన్‌నాయుడు శ్రీకాకుళం లోక్‌సభ స్థానం నుంచి పోటీలో ఉన్నారు. రామ్మోహన్‌నాయుడు సోదరి భర్త ఆదిరెడ్డి వాసు రాజమండ్రి సిటీ నుంచి పోటీ చేస్తున్నారు. ఇటీవల వైసిపి నుంచి టిడిపిలో చేరిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబం రెండు చోట్ల పోటీకి దిగారు. నెల్లూరు లోక్‌సభ స్థానానికి ఆయన పోటీ చేస్తుండగా, ఆయన భార్య వేమిరెడ్డి ప్రశాంతి కొవ్వూరు నుంచి అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. నెల్లూరు సిటీ నుంచి మాజీమంత్రి పి నారాయణ బరిలో ఉండగా విశాఖపట్నం భీమిలి నుంచి ఆయన వియ్యంకుడు గంటా శ్రీనివాసరావు పోటీ చేస్తున్నారు.వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందుల శాసనసభ నుంచి పోటీ చేస్తున్నారు. ఆయన బాబాయి కొడుకు వైఎస్ అవినాష్ రెడ్డి కడప లోక్‌సభ నుంచి, ఆయన మేనమామ రవీంద్రనాథ రెడ్డి కమలాపురం నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతున్నారు. జగన్ కుటుంబంతోనే బంధుత్వం ఉన్న బాలినేని శ్రీనివాసరెడ్డి ఒంగోలు నుంచి పోటీ చేస్తున్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ కుటుంబానికి వైసిపిలో నాలుగు టికెట్లు దక్కాయి. చీపురుపల్లి నుంచి ఆయన పోటీ చేస్తుండగా, ఆయన భార్య బొత్స ఝాన్సీ విశాఖపట్నం లోక్‌సభ స్థానం నుంచి, సోదరుడు అప్పల నరసయ్య గజపతినగరం నుంచి, తమ్ముడు వరుసైన అప్పలనాయుడు నెల్లిమర్ల నియోజకవర్గం నుంచి వైసిపి తరపున నామినేషన్ వేయనున్నారు. శ్రీకాకుళం జిల్లాలో మంత్రి ధర్మాన ప్రసాదరావు శ్రీకాకుళం నియోజకవర్గం నుంచి, ఆయన సోదరుడు ధర్మాన కృష్ణదాస్ నరసన్నపేట నుంచి పోటీ చేయనున్నారు. చిత్తూరు జిల్లాలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి మూడు టికెట్లు దక్కాయి. పుంగనూరు నుంచి ఆయనకు తంబళ్లపల్లి నుంచి ఆయన సోదరుడు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, రాజంపేట లోక్‌సభ నుంచి ఆయన కొడుకు ఎంపి మిథున్ రెడ్డి బరిలోకి దిగనున్నారు. కర్నూలు జిల్లాలో శిల్పా కుటుంబానికి, చిత్తూరులో చెవిరెడ్డి కుటుంబానికి, నెల్లూరులో మేకపాటి కుటుంబానికి, గుంటూరు జిల్లాలో అంబటి కుటుంబానికి రెండు టికెట్లు చొప్పున దక్కాయి. శ్రీశైలం నుంచి శిల్పా చక్రపాణి రెడ్డి పోటీ చేస్తుండగా, ఆయన సోదరుడి కుమారుడు శిల్పా రవిచంద్రారెడ్డి నంద్యాల నుంచి బరిలో ఉన్నారు. చంద్రగిరి సిట్టింగ్ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఈసారి ఒంగోలు పార్లమెంటు నుంచి పోటీలో ఉండగా, ఆయన కొడుకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చంద్రగిరి నుంచి బరిలోకి దిగనున్నారు. మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి సోదరుడు రాజగోపాల్ రెడ్డిఉదయగిరినుంచి, ఆయన కుమారుడు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆత్మకూరు నుంచి బరిలో దిగనున్నారు. గుంటూరు జిల్లా సత్తెనపల్లి నుంచి మంత్రిగా ఉన్న అంబటి రాంబాబు సత్తెనపల్లి నుంచి పోటీ చేస్తున్నారు. ఇదే జిల్లా పొన్నూరు నియోజకవర్గ అభ్యర్థిగా రాంబాబు సోదరుడు అంబటి మురళి పోటీ చేస్తున్నారు. మంత్రాలయం ఎమ్మెల్యే బాల నాగిరెడ్డితో పాటు ఆయన సోదరులు ఇద్దరు కూడా ఎన్నికల బరిలో ఉన్నారు.

## భారీ అగ్ని ప్రమాదం

నంద్యాల నంద్యాల జిల్లా జూపాడు బంగ్లా మండలం తంగడంచ లో గ్రామ సమీపంలో ఉన్న జైన్ ఇరిగేషన్ కంపెనీలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. అగ్ని ప్రమాదానికి ప్రధాన కారణం కంపెనీ పరిసరాల్లో ఉన్న పొలాల గట్లకు ఉన్న పిచ్చి మొక్కల ను కాల్చే క్రమంలో రైతులు నిప్పంటించారు.దీనితో గట్ల వెంబడి కాలుకుంటూ కంపెనీలోని గోదాముకు మంటలు అంటుకున్నాయి.ఒక్కసారిగా ఇరువైపుల నుంచి మంటలు అంటుకోవడంతోకంపెనీ అధికారులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు.మంటలను అదుపు చేసేందుకు మూడు ఫైర్ ఇంజన్లతో పాటు ప్రైవేటు వాహనాలతో కూడా మంటలను ఆర్పేందుకు ఫైర్ శాఖ సిబ్బంది తీవ్రంగా శ్రమించారు.అప్పటికేజరగాల్సిన నష్టం జరిగిపోవడంతో మరింత నష్టం జరగకుండా ఫైర్ శాఖ సిబ్బంది కాపాడారు.ఈ అగ్ని ప్రమాదంలో రైతులకు కావాల్సిన డిప్పు పైపులు, పీవీసీ పైపులు ,మోటార్లు, మరికొన్ని వ్యవసాయ పనిముట్లుకాలిపోయాయి.

## మడకశిరలో ట్రైయాంగిల్ ఫైట్

అనంతపురం, ఏప్రిల్ 13 సత్యసాయి జిల్లాలో ఏకైక ఎస్సీ నియోజకవర్గం మడకశిర. అలాంటి నియోజకవర్గంలో ప్రస్తుత ఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొంది. ప్రధానంగా ఇరు పార్టీల మధ్యనే పోటీ ఉంటుందని అంతా అనుకున్నారు కానీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పెట్టడంతో లెక్కలు మారిపోయాయి. ఎన్డీఏ, వైఎస్ఆర్సిపి అభ్యర్థులకు గట్టి పోటీ కాంగ్రెస్ అభ్యర్థి ఇస్తున్నారనే టాక్ నడుస్తోంది.త్రిముఖ ఉన్న మడకశిరలో వైయస్సార్సీపి అభ్యర్థిగా ఉపాధి కూలీ చేసుకునే ఈరలకప్పను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభ్యర్థిగా ప్రకటించారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా టిడిపి మాజీ ఎమ్మెల్యే ఈరన్న కుమారుడు డాక్టర్ సునీల్ బరిలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే కే సుధాకర్ పోటీకి దిగుతున్నారు. దీంతో మూడు పార్టీలకు చెందిన నేతలు ఒకే సామాజికవర్గం కావడంతో విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉపాధి హామీ కూలి పని చేసుకునే సామాన్యుడు ఈర లక్కప్పను నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు. ఈర లకప్ప ఒక స్వచ్ఛంద సంస్థలో ప్రైవేటు టీచర్‌గా పని చేసుకుంటూ గత కొంతకాలంగా వైఎస్ఆర్సిపిలో యాక్టివ్‌గా పని చేశారు. అనుకోని కారణాలతో వైసిపి నేత ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామిని కాదని ఈయన్ని వరించింది టికెట్. నియోజకవర్గంలోని ఎమ్మెల్యే వ్యతిరేక వర్గీయులందరూ ఈర లక్కప్ప అభ్యర్థిత్వాన్ని స్వాగతిస్తూ గెలిపించుకుంటాం అంటూ జగన్మోహన్ రెడ్డి ముందు చెప్పినట్లు సమాచారం. ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే ఈరన్న కుమారుడు డాక్టర్ సునీల్‌కు ఎమ్మెల్యే అభ్యర్థిగా కూటమి ప్రకటించింది. దీన్ని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వర్గీయులు మొదట్లో వ్యతిరేకించారు. అనంతరం జరిగిన పరిణామాలతో వారు చెల్లబడ్డారు. కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యతను నియోజకవర్గాల్లోని సీనియర్ నేతలదే అని దిశా నిర్దేశం అధినేత చంద్రబాబు చేసినట్లు సమాచారం. దశాబ్ద కాలం పాటు రాష్ట్రంలో ఉనికే లేని కాంగ్రెస్ పార్టీ తరఫున మాజీ ఎమ్మెల్యే కే సుధాకర్ ఈసారి బరిలో నిలిచారు. షర్మిల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు చేపట్టిన అనంతరం రాష్ట్రంలో తన ఉనికిని చాటుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నం చేస్తుంది. అందుకే ఎస్సీ నియోజక వర్గమైన మడకశిరలో మాజీ ఎమ్మెల్యే కే సుధాకర్ బరిలో నిలుస్తూ ఎన్డీఏ, వైఎస్ఆర్సిపి అభ్యర్థులకు గట్టి పోటీనిచ్చేలా కనిపిస్తున్నారు. ముఖ్యంగా కే సుధాకర్ మాజీ మంత్రి రఘువీరారెడ్డికి ప్రియ శిష్యుడు. నియోజకవర్గ వ్యాప్తంగా సుధాకర్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ రఘువీరారెడ్డి సైతం ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం కలిసి వచ్చే అంశం. ఎవరికి వారు నియోజకవర్గంలో గెలుపు మాదే అన్న ధీమాతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఒకవైపు అధికార పార్టీ నుంచి సామాన్యుడు ఈర లక్కప్ప పోటీ చేస్తుంటే మన వైపు ఎన్డీఏ అభ్యర్థిగా డాక్టర్ సునీల్ అధికార పార్టీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను జనంలోకి తీసుకెళ్లడంలో సక్సెస్ అవుతున్నారు.. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే సుధాకర్ కూడా ఈసారి మడకశిరలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. మాజీ మంత్రి రఘువీరా రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ బోణీ కొట్టేలా విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.

## విలువ లేని పార్టీలో ఇమడలేక కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాను

**పూతలపట్టు వైకాపా ఎమ్మెల్యే ఎం.ఎస్.బాబు**

పుతలపట్టు,విలువ లేని పార్టీలో ఇమడలేక కాంగ్రెస్ పార్టీలోకి వచ్చానని చిత్తూరు జిల్లా, పూతలపట్టు వైకాపా ఎమ్మెల్యే ఎం.ఎస్.బాబు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరడం చాలా ఆనందంగా ఉందని, నా రాజకీయ భవిష్యత్తు ప్రారంభం కాంగ్రెస్ పార్టీలో మొదలైందని పూతలపట్టు స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు అన్నారు. వైసీపీ లో ఎమ్మెల్యేగా నియోజకవర్గాన్ని కష్టపడి అభివృద్ధి మార్గంలో నడిపించినా కూడా అధిష్టానం గుర్తించకపోవడం చాలా బాధాకరం అన్నారు. గతంలో డా 'సునీల్ కుమార్ పార్టీకి ద్రోహం చేసిన వారికి ఈరోజు పక్కన కూర్చుని పెట్టి టికెట్ ఇవ్వడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. పూతలపుట్టులో నిర్వహించిన సిద్ధం సభకు స్థానిక ఎమ్మెల్యే నాకు ఆహ్వానం రాకపోవడం నా మనసును కలిచి వేసిందని అవేదన వ్యక్తం చేసారు. వైయస్సార్ పార్టీ నన్ను వాడుకుని వదిలేసిన పార్టీ అంటూ విమర్శించారు. ప్రధానంగా కాణిపాకం ఆలయ అభివృద్ధి చేశానని, నాకు తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీలో చేరానని రాబోయే కాలంలో మా అధ్యక్షురాలిని షర్మిలమ్మని ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయం అన్నారు.బంగారు పాళ్యం ఈనెల 15వ తేదీ పిసిసి అధ్యక్షురాలు షర్మిల బస్సు యాత్ర ఉందని పూతలపట్టు నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏం.ఎస్.బాబు తెలిపారు.

## మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట

శ్రీకాకుళం,చంద్రబాబుది కుటిల బుద్ధి అని, ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట అని శ్రీకాకుళం వైసిపి అసెంబ్లీ అభ్యర్థి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలోస్టార్ వాకర్స్ క్లబ్ మరియు క్రీడాకారులతో ఆత్మీయ సమావేశంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ మరో మూడు నెలల్లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతమొట్టమొదటిగా విశాఖ రాజధాని పైనే దృష్టి కేంద్రీకరిస్తామని తెలిపారు. రాజధానిపై తెలుగుదేశం పార్టీ స్టాండ్స్ ఏదో చెప్పగలరా అని ప్రశ్నించారు. టీడీపీ నేతలు అచ్చంనాయుడు గాని, కింజరాపు రామ్మోహన్ నాయుడుగాని కూన రవి కుమార్ గాని వారి స్టాండ్స్ చెప్పగలరా అని ప్రశ్నించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర ఇంకా వెనుక పడిపోవాలని చంద్రబాబు నాయుడు తాలూకా కుట్ర అని పేర్కొన్నారు. 1983 నుంచి టిడిపికి కంచుకోటగాఉన్న జిల్లాకు ఒక కేంద్ర ప్రభుత్వ సంస్థలు కూడా కేటాయించ పోయినా జిల్లాలోని టిడిపి నాయకులు ఎందుకు నోరెత్తలేదని ధ్వజమెత్తారు. మా ప్రాంత సమస్యలపై మేము గొంతు ఎత్తితే మేము దుర్మార్గలం అంటూచెబుతారు మా ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్న మీరే పరమ దుర్మార్గులని పేర్కొన్నారు. కోడి రామ్మూర్తి స్టేడియం నిర్మాణాన్ని కూలదోసింది టిడిపి కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడుకు ఎప్పుడుఎన్నికలు యావ తప్ప ప్రజా సంక్షేమం పట్టదని చెప్పారు. హైదరాబాదులో నివాసమున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు ఆంధ్రప్రదేశ్ లో పరిస్థితులపై మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందని చెప్పారు. శ్రీకాకుళంలోఅభివృద్ధి గురించి మేము ఎక్కడైనా చెప్పగలము మీరు ఒక్క శాశ్వత అభివృద్ధి అయినా చేసామని చెప్పుకునే దమ్ముందా అంటూ సవాల్ విసిరారు. త్వరలోనే ఆమదాలవలస నుండి శ్రీకాకుళం వొచ్చే రోడ్డు కూడాపూర్తవుతుందని చెప్పారు. మూలపేట పోర్ట్ నిర్మాణంతో సిక్కోలు జిల్లా రూపం మారుతుందని తద్వారా ప్రపంచంతో అనుసంధానం అవుతుందని అన్నారు.

## పందలపాక ఉన్నత పాఠశాలకు క్రీడా పరికరాల బహుకరణ



బిక్కవోలు శ్రీ ప్రస్థానం ప్రతినిధి:తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల కు వాస్ ఇనిస్ట్యూట్ మరియు ఐటీసీ సంస్థ సౌజన్యనీ తో క్రీడా పరికరాలను సంస్థ ప్రతినిధులు ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి వ్యాయామదర్శకులు ద్వారంపూడి యువ రాజారెడ్డికి అందజేశారు వాలీబాల్ షటిల్ చెస్ క్యారం బోర్డ్ టెన్నికోయిట్ స్కిప్పింగ్ వంటి పలు క్రెడిట్ పరికరాలను పాఠశాలకు విద్యార్థుల క్రీడల నిమిత్తమై అందజేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలకువాస్ ఇనిస్ట్యూట్ మరియు ఐటీసీ సంస్థ సౌజన్యనీ తో క్రీడా పరికరాల అందించడం ఆనందంగా ఉందని విద్యార్థుల మానసిక శారీరక అభివృద్ధికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని అలాంటి క్రీడలకు ఇలాంటి సంస్థలు చేయూతనివ్వడం హర్షించదగ్గ విషయమని ఈ సందర్భంగా వాస్ మరియు ఐటీసీ సంస్థల ప్రతినిధులకు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అభివృద్ధి కమిటీ మరియు పాఠశాల పి ఎం సి కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## ఇంటర్ పరీక్షల్లో నియోజకవర్గంలో మూడవ ర్యాంకు సాధించిన సుస్మిత.

**అభినందించిన పలువ్వురు నాయకులు**

బిక్కవోలు శ్రీ ప్రస్థానం ప్రతినిధి :తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం కొంకుదురు గ్రామానికి చెందిన సత్తి తేజా సుస్మిత రెడ్డి ఇటీవల జరిగిన




ఇంటర్ పరీక్షా ఫలితాల్లో బైపీసీ గ్రూపులో 979 మార్కులతో అనపర్తి నియోజకవర్గం లోని మూడో ర్యాంకు సాధించింది. అనపర్తి మండలం అనపర్తి జిబిఆర్ కళాశాలలో తన విద్యాభ్యానం సాగింది. ఈ సందర్భంగా సుస్మిత తల్లిదండ్రులు సత్తి చంద్రశేఖర్ రెడ్డి తల్లి కాంతికల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిబిఆర్ కళాశాల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు నియోజకవర్గంలో మూడవ స్థానం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఇరు పార్టీ నాయకులు అభినందనలు తెలియజేశారు.

## వెంకటేశ్వర స్వామి, మానస సరోవర లింగేశ్వర స్వాములకు ఘనంగా పూజా కార్యక్రమాలు.

**పూజలు నిర్వహిస్తున్న భక్తులు.**





నంద్యాల/రుద్రవరం–శ్రీ ప్రస్థానం:–మండల కేంద్రం సమీపంలో వెలిసిన శ్రీ వాసాపుర వెంకటేశ్వర, మానస సరోవర లింగేశ్వర స్వాములకు శనివారం ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామికి కుంకుమార్చన, ధూప దీప నైవేద్యాలతో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి నంద్యాల జిల్లాలోని పలు మండలాల నుంచి భక్తులు వందలాదిగా తరలివచ్చి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమానికి హాజరైన వందలాది మంది భక్తులకు దాతలు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సింగతల మధుసూదన రెడ్డి, ఉపాధ్యక్షులు లింగం వెంకట రంగనాయకులు శెట్టి, కోశాధికారి కానాల ఈడిగ నరసింహులు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా నల్లమిల్లి ప్రచారం ప్రారంభం.

**ఎన్నికల సంగ్రామానికి ఎన్ డి ఏ కూటమి సంసిద్ధం... నల్లమిల్లి**




బిక్కవోలు శ్రీ ప్రస్థానం ప్రతినిధి:తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం తోసిపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ డి ఏ కూటమిలో భాగంగా జరిగిన పరిణామాల వల్ల గుర్తు చెప్పి ఓట్లు అడగడం కుదరలేదని అయితే ఎన్డీఏ కూటమి అధిష్టానం ఇచ్చిన హామీ మేరకు ఈరోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా అసెంబ్లీ స్థానానికి గాను సైకిల్ గుర్తు మీద లోక్సభ స్థానానికి గాను కమలం గుర్తు మీద ఓటు వేయమని ప్రజలను అభ్యర్థిస్తున్నామని ఆయన అన్నారు అంతే కాకుండా తండ్రి నల్లమిల్లి మూలారెడ్డి కాలం నుండి ఎన్నికల ప్రచారం తోసిపూడి గ్రామం నుండి ప్రారంభించడం జరుగుతుందని అదే ఆనవాయితీగా శనివారం తోసిపూడి గ్రామం నుండి ఎన్నికల ప్రచారం మొదలుపెట్టడం జరిగిందని ఆయన అన్నారు. అనుకోని పరిస్థితుల కారణంగా కొన్ని రోజులు సందిగ్ధంలో ఉన్న చివరికి న్యాయం గెలిచిందని తాడోపేడో తేల్చుకోవడానికి ఎన్డీఏ కూటమి సంసిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు అంతేకాకుండా అభిమానులు ఎన్డీఏ కూటమి కార్యకర్తలు ఎవరూ కూడా అధైర్య పడవలసిన అవసరం లేదని గెలిచేది కూడా మనమే అని ఆయన భరోసా కల్పించారు అనపర్తి నియోజకవర్గం లో తప్పక ఎన్డీఏ కూటమి గెలిచి తీరుతుందని ఆయన జోష్యం చెప్పారు ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం లోని నాలుగు మండలాలకు సంబంధించిన తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# రాంకీ ఎస్సీ జెడ్ లో కార్మిక హక్కులు కాపాడాలి......

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి డిమాండ్.....**





అనకాపల్లి జిల్లా పరవాడ మండలం శ్రీ ప్రస్థానం:–; రాంకీ ఎస్సీ జడ్ లో కార్మిక హక్కులు, కార్మిక చట్టాలు కాపాడాలి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు.శనివారం ఆయన రాంకి ఎస్సీ జడ్ లో పర్యటించారు.. ఈ సందర్భంగా ఆయన దృష్టికి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన 150 మంది కార్మికులు,మహిళలు,చిన్నారులు ఏ విధమైనసౌకర్యాలు లేకుండా తడకల సెంటర్లో గుడారాలు ఏర్పాటు చేసి నివాసాలుగా ఏర్పాటుచేసి కార్మికులకు భద్రత లేకుండా మహిళలు చిన్నారులు ఉన్న లు మరుగుదొడ్లు కూడా లేకుండా ఉంచారన్నారు. కార్మిక చట్టాలు అమలకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయడం లేదని అన్నారు, రసాయనిక పరిశ్రమలు ఆనుకొని ఏర్పాటు చేశారు పరిశ్రమలు ఉత్పత్తి చేస్తున్న కార్మికులను నివాసాలు ఏర్పాటు చేసిపెట్టడం మంచిది కాదన్నారు. కడుపు చేత పట్టుకొని ఆయన వారిని ఇళ్ల వద్దే వదిలి, కొంతమంది భార్య పిల్లలతో వలస వచ్చిన పేదల దుర్భర జీవితాలు గడుపుతున్నారు పగలంతా పనిచేసి రాత్రి ఈ గుడారాల్లోనే తలదాచుకుంటున్నారు ఏ విధమైన సదుపాయాలు లేని గుడారాల్లో పిల్లలు తల్లులు ఉంటున్నారు. మలవిసర్జనకు ఆరుబయటే మహిళలు చిన్నారులువెళ్తున్నారు. మహిళలకుఇలాంటి ప్రాంతంలో రక్షణ ఎవరు కల్పిస్తారని గని శెట్టి ప్రశ్నించారు.గతంలో అచ్చుతాపురం ఎస్సీ జడ్ లో ఒక మహిళా పై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనతోనైనా జిల్లా అధికారులు పరిశ్రమల వద్ద ఇలాంటి గుడారాలు ఏర్పాటు చేయకుండా తగు చర్యలు తీసుకోవాల్సి ఉన్నది. స్పెషల్ ఎకనామిక్ జోన్ అంతర్జాతీయంగా అభివృద్ధి చెందిన పరిశ్రమల వద్ద ఈ విధంగా చిన్నారులు చదువుకి దూరంగా ఉంచడం దుర్మార్గం. ఇప్పటికైనాడెవలప్మెంట్ కమిషనర్, కార్మిక శాఖ, పోలీస్, రెవెన్యూశాఖలు విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని గని శెట్టి డిమాండ్ చేశారు దీనిపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తున్నట్లు గని శెట్టి తెలిపారు

# లక్షా 48 వేల మందిల 4 వేల 900 మంది పాస్

**ఏపీపీఎస్సీ, ఫలితాలు**

విజయవాడ, ఏప్రిల్ 13 ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్–1 ప్రిలిమ్స్ ఫలితాలను ఏప్రిల్ 12న రాత్రి ప్రకటించింది. ఫలితాలను అధికారిక వెబ్సైట్లో అందుబాటులో ఉంచింది. ప్రిలిమ్స్ పరీక్షకు హాజరైన అభ్యర్థులు ఫలితాలు చూసుకోవచ్చు. గ్రూప్–1 పరీక్షకు మొత్తం 1,48,881 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. పరీక్ష రాసిన వాళ్ల నుంచి 4,496 మంది మెయిన్స్కు అర్హత సాధించారు. గ్రూప్–1 ఫలితాలకు సంబంధించి మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించిన అభ్యర్థుల జాబితాతోపాటు వివిధ కారణాల వల్ల తిరస్కరణకు గురైన అభ్యర్థుల జాబితాను కూడా ఏపీపీఎస్సీ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మార్చి 17న గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఫలితాలతోపాటు గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్షకు సంబంధించి పేపర్–1, పేపర్–2 తుది ఆన్సర్ కీలకు ఏపీపీఎస్సీ విడుదల చేసింది. పరీక్ష నిర్వహించిన 27 రోజుల్లోనే ఫలితాలు విడుదల చేయడం గమనార్హం. ఏపీలో గ్రూప్–1 పోస్టుల భర్తీకి మార్చి 17న నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. గ్రూప్–1 పరీక్ష కోసం మొత్తం 1,48,881 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. వీరిలో మొత్తం 1,26,068 (84.67 %) మంది హాల్టికెట్లు డౌన్లోడ్ చేసుకున్నారు. హాల్టికెట్లు డౌన్లోడ్ చేసుకున్నవారిలో పేపర్–1 పరీక్షకు 91,463 (72.55 %) మంది, పేపర్–2 పరీక్షకు 90,777 (72 %) మంది అభ్యర్థులు హాజరయ్యారు. రెండు పేపర్లు రాసిన వారిని మాత్రమే మెయిన్ పరీక్షకు పరిగణనలోకి తీసుకుంటారు. రాష్ట్రవ్యాప్తంగా 18 జిల్లాల పరిధిలో 301 పరీక్ష కేంద్రాల్లో గ్రూప్–1 పరీక్ష నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్–1, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు పేపర్–2 పరీక్షలు నిర్వహించారు. పరీక్ష ప్రాథమిక కీని మార్చి 19న విడుదల చేసింది. ఆన్సర్ కీపై అభ్యంతరాల స్వీకరణ అనంతరం ఏప్రిల్ 12న ఫైనల్ ఆన్సర్ కీని ఏపీపీఎస్సీ విడుదల చేసింది.ఏపీలో గ్రూప్–1 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడిన సంగతి తెలిసిందే. మొత్తం 81 పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ంఖఖూఅ) డిసెంబరు 8న నోటిఫికేషన్ విడుదల చేసింది. గ్రూప్–1 పోస్టుల భర్తీకి సంబంధించి జనవరి 1న ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. ఏదైనా డిగ్రీ అర్హత ఉన్నవారు గ్రూప్–1 పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. సరైన అర్హతలున్నవారు జనవరి 28 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చు. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం మార్చి 17న గ్రూప్–1 పోస్టుల భర్తీకి సంబంధించి స్క్రీనింగ్ (ప్రిలిమినరీ) పరీక్ష నిర్వహించారు. గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్షలో అర్హత సాధించినవారికి తర్వాతి దశలో మెయిన్స్ పరీక్షలు నిర్వహిస్తారు.మెయిన్స్ పరీక్ష విధానం..మెయిన్స్ పరీక్షలో మొత్తం 5 ప్రధాన పేపర్లు ఉంటాయి. వీటితోపాటు తెలుగు, ఇంగ్లిష్ పేపర్లు కూడా ఉంటాయి.ఇవి కేవలం అర్హత పరీక్షలు మాత్రమే. మొత్తం 5 పేపర్లలో ఒక్కో పేపరుకు 150 మార్కుల చొప్పున మొత్తం 750 మార్కులకు మెయిన్స్ పరీక్ష నిర్వహిస్తారు. మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించిన వారికి 75 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహించి మొత్తం 825 మార్కులకు అభ్యర్థుల ఎంపికను పరిగణనలోకి తీసుకుంటారు. ఒక్కో పేపరుకు 180 నిమిషాలు (3 గంటలు) కేటాయించారు. డిస్క్రిప్టివ్ విధానంలో మెయిన్స్ పరీక్షలు నిర్వహిస్తారు

## ఈవీఎంల మొదటి రాండమైజేషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన.

కర్నూలు, ఏప్రిల్ 12 :– సాధారణ ఎన్నికలు 2024 కార్యక్రమంలో భాగంగా ఈవీఎంల మొదటి రాండమైజేషన్ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పర్యవేక్షించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఈవీఎం గోడౌన్స్ లో అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల ఈవీఎంల అలాట్మెంట్ ల కొరకు జరుగుతున్న ఈవీఎం ల మొదటి రాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి /జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు 2024 సందర్భంగా మే 13 వ తేదీన జిల్లాలో పోలింగ్ జరగనున్నందున, జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు, ఒక పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికల నిర్వహణ కొరకు ఈవీఎంలను కేటాయించుట కొరకు భారత ఎన్నికల సంఘం/రాష్ట్ర ఎన్నికల సంఘం వారి ఆదేశానుసారం, వారి సూచనల ప్రకారం ఈవీఎంల మొదటి రాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించి ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎం లను పోలీస్ బందోబస్తు మధ్య తరలించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 8 అసెంబ్లీ నియోజకవర్గల కొరకు 3354 బ్యాలెట్ యూనిట్ లు ,2740 కంట్రోల్ యూనిట్ లు , 3300 ఎంఖయి లను వినియోగించనున్నామన్నారు. 137 – కర్నూల్ నియోజకవర్గానికి 310 బ్యాలెట్ యూనిట్లు, 310 కంట్రోల్ యూనిట్ లు, 335 ఎంఖయి లు.138 – పాణ్యం నియోజకవర్గానికి 428 బ్యాలెట్ యూనిట్లు, 428 కంట్రోల్ యూనిట్లు, 465 ఎంఖయి లు.142 – పత్తికొండ నియోజకవర్గానికి 306 బ్యాలెట్ యూనిట్లు, 306 కంట్రోల్ యూనిట్లు, 332 ఎంఖయి లు. 143 – కోడుమూరు నియోజకవర్గానికి 330 బ్యాలెట్ యూనిట్లు, 330 కంట్రోల్ యూనిట్లు , 358 ఎంఖయి లు.144 – ఎమ్మిగనూరు నియోజకవర్గానికి 327 బ్యాలెట్ యూనిట్లు, 327 కంట్రోల్ యూనిట్లు, 355 ఎంఖయి లు.145 – మంత్రాలయం నియోజకవర్గానికి 284 బ్యాలెట్ యూనిట్లు, 284 కంట్రోల్ యూనిట్లు, 208 ఎంఖయి లు.146 – ఆదోని నియోజకవర్గానికి 307 బ్యాలెట్ యూనిట్లు, 307 కంట్రోల్ యూనిట్లు, 333 ఎంఖయి లు.147 – ఆలూరు నియోజకవర్గానికి 353 బ్యాలెట్ యూనిట్లు,353 కంట్రోల్ యూనిట్లు, 382 ఎంఖయిలు వినియోగించనున్నామన్నారు, కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గం కొరకు 3355 బ్యాలెట్ యూనిట్లు, 2741 కంట్రోల్ యూనిట్లు, 3292 ఎంఖయి లను వినియోగించనున్నామన్నారు. అదే విధంగా రిజర్వుగా 80 బ్యాలెట్ యూనిట్ లు, 80 కంట్రోల్ యూనిట్ లు, 80 ఎంఖయి లను ఉంచడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు..

## పరవాడలో శ్రీరామ ఉత్సవాలకు శ్రీకారం...



అనకాపల్లి జిల్లా పరవాడ మండలం శ్రీ ప్రస్థానం ; పరవాడ రామాలయం వద్ద శనివారం శ్రీరామ నవమి మహోత్సవాల కు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా శ్రీరాముని పందిరి రాట నిలిపే కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు దంపతులు పందిరిరాటకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17 న శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా రామాలయం వద్ద శ్రీ రాముని కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహిస్తామని అలాగే అన్న సమారాధన కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గ్రామ పెద్దలు, ప్రజలు శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొని శ్రీ రాముని కృపకు పాత్రులు కావాలని సర్పంచ్ అప్పలనాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో పరవాడ–2 ఎంపీటీసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు, రామారావు, రెడ్డి శ్రీనివాసరావు, వార్డు మెంబర్లు పోతల అప్పలనాయుడు, వర్రి లక్ష్మి, పైల హరీష్, నాయకులు పైల పోతినాయుడు, పైల టివి అప్పారావు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలో 20 లక్షల నగదు పట్టివేత

**పాణ్యం సీఐ నల్లప్ప , ఎస్ఐ అశోక్....**



శ్రీ ప్రస్థానం – పాణ్యం ప్రతినిధి : పాణ్యం నియోజకవర్గ పరిధిలోని తమ్మరాజు పల్లె చెక్పోస్ట్ వద్ద , సీఐ నల్లప్ప,ఎస్సై అశోక్ శనివారం ఉదయం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కర్నూలు నుంచి నంద్యాల వైపు వెళ్తున్న ఏపీ–39– ఎం యు –6767 కారును తనిఖీ చేయగా ఎటువంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న వ్యక్తి పేరు కల్లూరు రంగారెడ్డి, (59) సం,, సన్నాఫ్ బాల రంగారెడ్డి, గౌతమ్ నగర్, కర్నూలు, వారి నుండి 20 లక్షల రూపాయల నగదు పెద్దమనుషుల సమక్షంలో పంచనామ ద్వారాస్వాధీనం చేసుకోవడమైనది. సదరు నగదు సంబంధించి ఎటువంటి ఆధారాలు చూపని కారణంగా ప్రస్తుతం 2024 సాధారణ ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున సదరు డబ్బులను ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేయడానికి తరలిస్తున్నారని భావించి స్వాధీనం చేసుకోవడమైనది అని అన్నారు, మరియు సార్వత్రికల ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ఎక్కువ మొత్తంలో నగదు తీసుకెళ్లాలంటే సరైన ఆధారాలు చూపించాలి అన్నారు.ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు,

# బాలయ్య ఆగ్రహం

అనంతపురం, ఏప్రిల్ 13,బాలయ్య అంటే ముక్కుసూటి తత్వం.. బాలయ్య అంటే టెంపర్.. బాలయ్య అంటే టెర్రర్.. తేడా వస్తే ఆయన చేతితోనే సమాధానం చెబుతారు.. ఇది బయట ఉన్న టాక్. అయితే సినిమావాళ్లు మాత్రం ఆయన మనసు వెన్న అని చెబుతుంటారు. చిన్నపిల్లాడి మనస్థత్వం అని.. తమతో ఎంతో బాగుంటారని చెప్పడం చాలాసార్లు విన్నాం. కానీ వాళ్లు చెప్పే మాటలకు.. బాలయ్య బయట ప్రవర్తనకు పొంతన ఉండదు. ఇప్పటికే చాలాసార్లు తమ అభిమానులపై చేయి చేసుకున్నారు. కొట్టడం బాలయ్యకు? కొట్టించుకోవడం ఆయన ఫ్యాన్స్కు అలవాటు అయిపోయినట్లుంది. ఇలాంటి ఘటనలు అడపా దడపా జరుగుతూనే ఉంటాయి. తాజాగా మరోసారి అభిమానిపై చేయిచేసుకున్నారు బాలకృష్ణ. కదిరిలో బాలకృష్ణతో సెల్ఫీ కోసం ఫ్యాన్స్ ప్రయత్నించారు. ఒక్కసారిగా గుంపుగా వచ్చి నెట్టుకోవడంతో.. బాలయ్య ఆగ్రహానికి గురయ్యారు. ఆగ్రహంతో అభిమానిని మోచేతితో కొట్టారు. ప్రజంట్ ఈ వీడియో నెట్టింట వైరల్ మారింది.అయితే బాలయ్య స్థాయి సెలబ్రిటీలు ఎవరు బయటకు వెళ్లినా బౌన్సర్లను పెట్టుకుంటూ ఉంటారు. ఫ్యాన్స్ ఎగబడినప్పుడు బౌన్సర్లే తొయ్యడం, నెట్టడం వంటివి చేస్తుంటారు. కానీ బాలకృష్ణ మాత్రం బౌన్సర్లను పెట్టుకోరు. తన ఫ్యాన్సను మందలించినా, వాయించినా అది తానే అయి ఉండాలని.. తన అభిమానులపై మరొకరు చేయి చేసుకోవడం ఆయనకు ఇష్టం ఉండదని ఓ సెలబ్రిటీ గతంలో వ్యాఖ్యానించారు.

## మేనత్తపై షర్మిల సంచలన వ్యాఖ్యాలు

కడప,మేనత్త వైఎస్ విమలారెడ్డి పై ఏపీసీసీ ఛీఫ్, కడప ఎంపి అభ్యర్ధి షర్మిల రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసారు.షర్మిలా మాట్లాడుతూ విమలమ్మ మాకు మేనత్త. మేము ఆధారాలు లేకుండా మాట్లాడటం లేదు. వివేకా హత్య విషయంలో మేము ఆరోపణలు చేయడం కాదు. సిబిఐ చూపించిన ఆధారాలు మాత్రమే మేము ఎత్తి చూపిస్తున్నామని అన్నారు.ఆధారాలు ఉండబట్టే మాకు తెలిసింది. అందుకే మేము మాట్లాడుతున్నాం. ఈ హత్యా రాజకీయాలు ఆగాలని కొట్లాడుతున్నాం. హంతకులు చట్టసభల్లో వెళ్ళొద్దని పోరాటం చేస్తున్నాం. విమలమ్మ కొడుకు కి జగన్ వర్క్ ఇచ్చారు. ఆర్థికంగా బల పడ్డారు. అందుకే జగన్ వైపు మాట్లాడుతున్నారు. ఇక్కడ చనిపోయింది సొంత అన్న అని విమలమ్మ తెలుసుకోవాలి.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757